జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 29 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 113 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి పురస్కారం

జైన అత్యున్నత మండలి నిర్ణయం

న్యూఢిల్లీ,జూన్28(ప్రజాజ్యోతి): విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన సభ నేపథ్యంలోనే జైన అత్యున్నత మండలి ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి పురస్కారం అందించారు. ధర్మనిబద్ధతత పాటించే పాలకులకు , ధర్మ పరిరక్షణ సంకల్పం కల్గిన వారికి ఈ బిరుదు ప్రసాదించడం

మిగతా1 2లో..

## రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

న్యూఢిల్లీ,జూన్28(ప్రజాజ్యోతి): 'రిసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్' చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం ఈనెల 30తో ముగియనుండటంతో.. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి రా చీఫ్‌గా

మిగతా 2లో..

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

## జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌దే

పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది

కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

**పీజేఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**






హైదరాబాద్,జూన్28(ప్రజాజ్యోతి): 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది

మిగతా 2 లో..

## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు

జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్



గద్వాల,జూన్28(ప్రజాజ్యోతి): పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు.శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు

మిగతా 12 లో..

## పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడు

- ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
- పివి జయంతి సందర్భంగా సిఎం, తదితరుల నివాళి
- నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు
- పీవీకి ఘనంగా నివాళి అర్పించిన కేసీఆర్, పార్టీ నేతలు
- పీవీ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే
- సముచిత గౌరవం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే: కేటీఆర్

హైదరాబాద్,జూన్28(ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి

మిగతా 2 లో..



## తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక

- నేడు నోటిఫికేషన్.. రేపు నామినేషన్
- జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం

హైదరాబాద్,జూన్28(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటినీ నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది.



## మహాటీవీ ఛానల్‌పై దుండగుల దాడి

- మహాన్యూస్‌పై దాడి హేయమైన చర్య
- తీవ్రంగా ఖండించిన సిఎం రేవంత్
- చంద్రబాబు, లోకేశ్ ఖండన
- భౌతిక దాడులు సరికావు: కేటీఆర్

హైదరాబాద్,జూన్28(ప్రజాజ్యోతి): తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహా న్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు దాడి చేశారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగులగొట్టారు. కర్రలతో ఆఫీస్ లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. పీ సీఎం చంద్రబాబు ఈ ఘటనపై సోషల్ మీడియా ప్లాట్



మిగతా 12 లో..

## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

- అమిత్ షా చేతుల మీదుగా బోర్డుకు శ్రీకారం
- ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్



నిజామాబాద్,జూన్28(ప్రజాజ్యోతి): పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని

మిగతా 2 లో..



## అన్నపూర్ణ క్యాంటీన్ పేరు ఎలా మారుస్తారు?

జీహెచ్‌ఎంసీ ముందు బీఆర్ఎస్ నేతల ధర్నా

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కార్పోరేటర్లు

'అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లు మార్పు తగదు: కేటీఆర్

హైదరాబాద్,జూన్28(ప్రజాజ్యోతి): అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. శనివారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ కార్పొరేటర్లు ధర్నాకు దిగారు. 5 రూపాయలకే పేదల కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చాలనే స్టాండింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చే కుట్రను అడ్డుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలను గేటు బయటే పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ కార్యాలయంలోక

## కొందరు నా వ్యాఖ్యలతో నొచ్చుకున్నారు

క్రమశిక్షణా కమిటీ ముందు కొండా మురళి వివరణ

హైదరాబాద్,జూన్28(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ నేతలంటే గౌరవం ఉంది. కొందరు నేతలు నా వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నారు. వాటిని పట్టించుకోవద్దని కాంగ్రెస్ నేత కొండా మురళి ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. కాంగ్రెస్

మిగతా 12 లో..

## వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం


607 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్ ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్,జూన్28(ప్రజాజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 607 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చినట్టు

మిగతా 12 లో..

## జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు?

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- పోస్టర్‌ను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నేత హరీష్‌రావు
- 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బీఆర్ఎస్ మద్దతు



హైదరాబాద్,జూన్28(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా

మిగతా 2 లో..

# సంపాదకీయం

## మరో కాళేశ్వరంలా బనకచర్ల..!

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్ధతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి. ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి. ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్పటికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూమలు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఈ రెంటినీ పక్కన పెట్టి ఎపిని అప్పులకుప్పగా తయారు చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారన్న దానికి సమాధానం లేదు. కానీ ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రం నిత్యం రచ్చ చేసుకునేలా చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇప్పటికే పెట్టిన ఖర్చుకు ఫలితం దక్కుతుంది. వాటిని వదిలేసి భారీ ఖర్చులతో కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. ఇదంతా డబ్బులు దండుకోవడానికే అని వేరుగా చెప్పనక్కర లేదు. కేంద్రం కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. ఇప్పటికే విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగి పోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసాధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందుతాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం. అందువల్ల మాటలతో కాకుండా చేతలతో పనులు చూపాలి. సత్వరం పోలవరం పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలి. అలా చేయకుండా బనకచర్ల జపం చేయడం సరికాదు. కేంద్రం తనకు అనుకూలంగా ఉందని చంద్రబాబు అతి విశ్వాసానికి పోరాదు.

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన




మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం. నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది.

చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

మొదటిపేజీ తరువాయి..

పరాగ్ జైన్‌ను నియమిస్తూ నియామకాల క్యాబినెట్ కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 1న పరాగ్ జైన్ రా చీఫ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పదవిలో ఆయన రెండేళ్లపాటు కొనసాగనున్నారు. కాగా, పరాగ్ జైన్.. 1989 బ్యాచ్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌లో హెడ్‌గా పనిచేస్తున్నారు. పాకిస్థాన్‌పై ఇటీవలే భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఇంటెలిజెన్స్ విభాగానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందించడంలో కృషి చేశారు. అదేవిధంగా జమ్ము కశ్మీర్‌లోని ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించారు.

## ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

జరుగుతుంది. ఈ విశిష్ట పురస్కారానికి తాను అర్హుడినని తాను భావించడం లేదని, అయితే సాధువులు బహుకరించే వాటిని దివ్య ప్రసాదంగా స్వీకరించడం భారతీయ సంస్కృతి, ఈ క్రమంలోనే ఈ గౌరవాన్ని తాను ప్రసాదంగా తీసుకుంటున్నానని తెలిపారు. జైన సాధు మహారాజు జయంతి ఉత్సవాలను కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ, భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్టు సంయుక్తంగా నిర్వహించాయి.

## పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడు

మొదటిపేజీ తరువాయి..

ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని



గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు. సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని అన్నారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించిందని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని.. నెక్లెస్ రోడ్‌కు పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపిందన్నారు. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని చెప్పుకొచ్చారు. నవ భారత నిర్మాత పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని కేటీఆర్ ట్వీట్ చేశారు. పీవీ మన తెలంగాణ ఠీవి.. భారతదేశ ఆణిముత్యం..' అని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అభివర్ణించారు. పీవీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమ పాలన కొనసాగించడమే వారికి మనం అర్పించే నివాళి అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన దేశాభ్యున్నతికి చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ బిడ్డగా, పాలనాదక్షుడిగా, భారత ప్రధానిగా.. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి, జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి పీవీ అని ప్రశంసించారు. బహు భాషా కోవిదుడుగా, సాహితీవేత్తగా, రాజకీయ దురంధరుడుగా, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన తీరు అజరామరమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొద్దికాలమే పనిచేసినా ఆయన తెచ్చిన పాలనా సంస్కరణలు ఆదర్శమని కొనియాడారు. వారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 'పీవీని తెలంగాణ ఠీవిగా' ప్రపంచానికి చాటిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందని తెలిపారు. పీవీ శతజయంత్యుత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కా కుండా, భవిష్యత్తు తరాలు ఆయన కృషిని గుర్తుంచుకొని స్ఫూర్తి పొందేవిధంగా నెక్లెస్ రోడ్డుకు పీవీ మార్గ్‌గా నామకరణం చేశామని గుర్తుచేశారు. పీవీ 16 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పామని, పీవీ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఆయన వారసత్వం కొనసాగింపుగా కూతురు సురభి వాణీదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. పీవీకి భారతరత్న పురస్కారం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని తెలిపారు. పీవీ కృషికి గుర్తింపుగా వంగర, లక్నెపల్లిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడంతోపాటు వరంగల్, కరీంనగర్, వంగర, ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పీవీ కాంస్య విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. పీవీ గొప్పదనాన్ని స్మరించుకోవడం అంటే తెలంగాణ బిడ్డలు తమ గొప్పదనాన్ని గుర్తుచేసుకోవడమేనని కేసీఆర్ పేర్కొన్నారు.

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు?

మొదటిపేజీ తరువాయి..

మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్ రెడ్డి, ప్రియాంకాగాంధీ ఎందుకు



మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడతాం. కమిషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు ఎలా మారుస్తారు?

మొదటిపేజీ తరువాయి..

' వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారని.. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసిందన్నారు. పేరు మార్చాలని ఉద్దేశం ఉంటే జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చిందన్నారు. 'ఆరు గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్ధతి కాదు' అని మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే తాము కొనసాగించడం జరిగిందన్నారు. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తుకు వస్తారని.. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారని.. మరి అది కట్టింది ఎవరని ప్రశ్నించారు. తిమ్మిని బొమ్మను చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అని విమర్శించారు. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న 'అన్నపూర్ణ పథకం' పేరు మార్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు.




ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై 'ఎక్స్'లో కేటీఆర్ విమర్శలు గుప్పించారు. దిల్లీ బాస్‌లకు మీ విధేయత చూపించాలనుకుంటే మీ పేరును రాజీవ్ లేదా జవహర్‌గా ఎందుకు మార్చుకోకూడదని ప్రశ్నించారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదమన్నారు. 2028లో భారాస తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అర్థరహిత నిర్ణయాలన్నింటినీ రద్దు చేస్తామన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client Sri Nidadavolu Venkata Durgarao S/o Ramajogeswara Rao, Age: 56 Years, Occ: Business, R/o H.No. 12-1-27/1, Market Road, Bhadrachalam Town & Mandal, Bhadradri Kothagudem District-507111 it is informed to all the public that, My client lost his original Document i.e. AGPA vide Doc No. 13136/2003 SRO Uppal, R.R. District on 13-06-2025 at Bhadrachalam.
Thereby it is informed to the public at large that, any kind of transactions undertaken by anyone using the above document does not carry any rights not biding upon my client.
Dt. 27-06-2025

**M.V. Prasada Rao**
Advocate
Bhadrachalam-507111
**Cell No. 9550272897**

# ప్రభుత్వ వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### రాష్ట్ర ఆరోగ్య శాఖ అడిషనల్ సెక్రటరీ అయేషా మస్రత్ ఖానమ్





**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జూన్ 28 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఆరోగ్య శాఖ అడిషనల్ సెక్రటరీ అయేషా మస్రత్ ఖానమ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలోని అంకుశాపూర్ లో గల ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తో కలిసి సందర్శించి కళాశాలలోని గదులు, తరగతి గదులు పరిశీలన జరిపి విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలు, విద్యా బోధన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పిస్తున్నామని, త్వరలో వైద్య కళాశాలలో బోధన కొరకు ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమిస్తామని, ఒప్పంద పద్ధతిలో ల్యాబ్ టెక్నీషియన్ ఇతర సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాల భవన పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయని, విద్యార్థులకు త్వరలో వసతి గృహాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు ప్రభుత్వం ప్రజా సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తూ వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల భవనం పూర్తి చేస ఒకే ప్రాంతంలో ఉండే విధంగా వైద్య విద్యార్థుల వసతి కొరకు వసతి గృహాన్ని త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.

అనంతరం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి డయాలసిస్ కేంద్రం, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, అందుబాటులో ఉంటూ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలోని నిర్మాణంలో ఉన్న భవనాల గదుల నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24/7 నిరంతరం అప్రమత్తంగా వుండాలి

- విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు
- కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి
- పోలీస్ కమిషనర్ ఐపిఎస్ అంబర్ కిషోర్ ఝా





**బెల్లంపల్లి, జూన్ 28(ప్రజాజ్యోతి) :** శాంతి భద్రతల,నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం 24/7 నిరంతరం అధికారులు, సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా వుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ పోలీస్ అధికారులకు సూచించారు.నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం రోజున కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ....కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అలాగే కేసు నమోదయిన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని,పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరంచాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణం లోని కాల్టెక్స్ ఏరియాలోని ఏటీఎం దొంగతనానికి యత్నం చేసిన దొంగలని చాకచక్యంగా పట్టుకొన్న నేన్నాల్ ఎస్ఐ ప్రసాద్, బ్లూ క్లోట్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ సాయి, హోం గార్డ్ సంపత్ లను సిపి కాష్ రివార్డ్ అందించి అబినందనలు తెలిపారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు సిసి హరీష్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజానికి ప్రజలంతా కృషి చేయాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 28, (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శివాజీ చౌక్ నందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు సాగింది. అనంతరం అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను రక్షించటం, వారికి సరైన దిశానిర్దేశం చేయటం ద్వారా దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దవచ్చన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజాన్ని నాశనం చేస్తోందని, ప్రతి ఒక్కరు వీటి నిర్మూలనకు సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగం చట్టపరంగా నేరమని గుర్తుచేశారు. దీనికి సంబంధించి ఎవరైనా 1908 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. గత వారం రోజులుగా "నషా ముక్త భారత్" కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అందరి సూచనలు, సహకారాలు స్వాగతిస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డీ–అడిక్షన్ సెంటర్ ద్వారా బాధితులకు వైద్యసహాయం అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల స్థాయిలోనే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎంతో మంది యువకుల భవిష్యత్తును ఇవి నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో కలిసి కలెక్టర్ మాదకద్రవ్యాలవ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాలు ప్రజల్లో మాదకద్రవ్యాలపై చైతన్యం కలిగించే ప్రదర్శనలు ఇచ్చారు. ప్రత్యేకంగా రూపొందించిన పాటల ద్వారా మాదకద్రవ్యాల హానిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ పి.రామారావు, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ.రజాక్, డిఎం హెచ్ఓ రాజేందర్, డిపిఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, డిఆర్డిఓ నాగవర్ధన్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సిడిపివోలు నాగలక్ష్మి, నాగమణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ సుభాష్, ఐకెపి మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు



**లక్ష్మణచాంద, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** అర్హులైన పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్ అన్నారు.

శనివారం రోజున మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ గ్రామంలో మామడ రాద, మామడ చిన్నమ్మ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు పత్రాలను అందించి భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయి, కాంగ్రెస్ నాయకులు గంగాధర్ గౌడ్, మహిపాల్, ముత్యం రెడ్డి, పోశెట్టి, సుధాకర్, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ స్వేచ్ఛకు నివాళి

- సమస్యలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి
- ఆత్మహత్యలే పరిష్కారం కాదు
- ప్రతి మహిళ వీరనారులు కావాలి
- ఆలోచనతో ముందడుగు వేయండి
- మానసిక దృఢత్వంలో మహిళలే ముందు
- స్వేచ్ఛకు న్యాయం జరగాలి
- బోథ్ పాత్రికేయుల సంఘం



**బోథ్, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టుబిడ్డ వోటర్కర్ స్వేచ్ఛ గత రాత్రి హైదరాబాదులోని ఆమె నివాసంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

ఈ సందర్భంగా శనివారం బోథ్ పాత్రికేయుల ఆధ్వర్యంలో స్వేచ్ఛ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ స్వేచ్ఛకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

అలాగే ప్రతి సమస్యకు ఆత్మహత్యలే పరిష్కారం కాదని, ఆలోచనతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రతి మహిళ జీవితంలో వచ్చే కష్టాలను ధైర్యంగా ఎదురుకొంటూ పరిష్కార దిశగా ఆలోచించాలని తెలిపారు. మహిళలే మానసికంగా ఎంతో

దృఢమైన వారిని ఇలా ఆత్మహత్యలు ఎవరు చేసుకోవద్దని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ వీరనారులుగా తయారు అవ్వాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం ఎప్పుడూ

అందుబాటులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## గ్రూప్ బిసి ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 28 ప్రజాజ్యోతి :** స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా నిర్వహించే గ్రూప్ బి, సి ఉద్యోగాలకు అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలలో గల గ్రూప్ బి, సి కేటగిరి ఉద్యోగాలకు జాతీయస్థాయిలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఉద్యోగాలకు అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు 9వ తేదీన ఉద్యోగాల నియామకం కొరకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆన్లైన్ లో దరఖాస్తు సమర్పించేందుకు జూలై 4వ తేదీ చివరి రోజు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 3 పరీక్ష కేంద్రాలు ఉంటాయని అర్హులైన అభ్యర్థులు నిర్ణిత తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

## నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కొరకు ఉచిత శిక్షణ

### – జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 28 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ జిల్లాలోని ఎం.బి.సి. నిరుద్యోగ యువతకు తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో వివిధ నైపుణ్యాలను పెంపొందించేందుకు హైదరాబాద్‌లో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వయసు 21 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (ఎం.బి.సి. 36 కులాల వారు మాత్రమే), ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతంలో 1 లక్ష యాభై వేల రూపాయలు, పట్టణ ప్రాంతంలో 2 లక్షల రూపాయల వరకు) కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు జూలై 12వ తేదీలోగా ఆన్లైన్‌లో %శివీళిలీళీలీరి.బీవీవీ.వీళిఖీ.రిది% వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని దరఖాస్తు ఫారానికి ధృవపత్రాలను జత చేసి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో జూలై 14వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సమర్పించాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులకు 4 రోజులు శిక్షణ అందించడం జరుగుతుందని శిక్షణ కాలంలో అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్, భోజనం వసతి సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. జిల్లాలోని ఎం. బి. సి. నిరుద్యోగ యువతీ యువకులు శిక్షణను సద్వినియోగం చేసుకొని మెరుగైన ఉపాధికి వినియోగించుకోవాలని తెలిపారు

## నర్సాపూర్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చెయ్యాలి

### – రైతులకు, ఆదివాసీలకు రవాణా సౌకర్యం కల్పించాలి
### – కనికరపు అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డిమాండ్



**బెల్లంపల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలోని నర్సాపూర్ ఆదివాసీ గుడానికి వెళ్లి ఆదివాసీలు ఎదుర్కొం



టున్న సమస్యలను అడిగి తెలుసుకోవ డంతో పాటు, వాగు వద్ద ఉన్న తాత్కాలిక ఆదివాసీలు ఏర్పాటు చేసుకున్న రోడ్ డ్యాంను పరిశీ లించడం జరిగింది. ఈ సంద ర్భంగా అశోక్ మాట్లాడుతూ నర్సాపూర్ గ్రామ ఆదివాసీలు, రైతులు ఎం పాపం చేశారని పాలకులు బ్రిడ్జి నిర్మాణం చెయ్యడం లేదు, గతంలో వర్షాలు పడి వాగు పొంగి పోర్లడంతో అనారోగ్యంతో ఉన్న గ్రామ పటేల్‌కు వైద్యం అందక మరణించడం జరిగింది. వర్షాకాలంలో ఇక్కడి ఆదివాసీలు, ఇతర గ్రామల నుంచి వచ్చే రైతులకు ఈ వాగు ఇబ్బందికరంగ ఉన్నది.జిల్లా అధికారులు,స్థానిక ఎమ్మెల్యే స్పందించి.బ్రిడ్జి నిర్మాణం చేయించాలని కోరుచున్నాము. కనికారపు అశోక్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐఏడబ్ల్యూ) మంచిర్యాల జిల్లా కార్యదర్శి,ఆత్రం బాదిరావు, సోయం ప్రభకర్,కుర్సింగ దిందర్ సావ్,కుమురం జంగు,కొట్నాక శ్యామ్ రావ్,ఆత్రం భీం రావ్, కొట్నక బొజ్జి రావ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థికుటుంబాన్నిఆదుకోవాలి...



**బెజ్జూర్, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** మర్థిడిగ్రామనికిచేందిన డిగ్రీ విద్యార్థి కుమ్మరి సప్న మృతిచేందడంతో ఆందోళన వ్యక్తం చేశారు. మృతిపై న్యాయ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఇటీవల మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ గురుకుల పాఠశాలలో బెజ్జూర్ మండలం మర్ధిడి గ్రామానికి చెందిన కుమ్మరి సప్న డిగ్రీ విద్యార్థి గురుకుల పాఠశాల బిల్డింగ్ పై నుండి పడి మృతి చెందడంతో, స్వంత గ్రామమైన బెజ్జూరు మండలంలో మర్తేడి గ్రామానికి విద్యార్థి శవాన్ని తీసుకోవచ్చారు. దీంతో గ్రామస్తులు, కుటుంబీకులు విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని, విద్యార్థి ఇంటిదగ్గర ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కౌటాల సిఐ ముత్యం రమేష్ ,ఆధ్వర్యంలో,పోలీసులు రంగ ప్రవేశం చేశారు. కుమ్మరి స్వప్న కుటుంబానికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూస సారయ్య ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల హామీ వచ్చేవరకు శవాన్ని కదిలించేది లేదని భీష్మించుకుని, కూర్చున్నారు అనంతరం పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, బెజ్జూరు తాసిల్దార్ రామ్మోహన్రావు, కౌటాల సిఐ ముత్యం రమేష్ లు సందర్శించారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని, 50 లక్షల ఎక్స్‌గ్రేసే చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థిని కుటుంబాన్ని టీపీసీసీ మెంబర్ హర్షద్ హుస్సేన్ పరామర్శించారు ఫోన్ లో ఆసిఫాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్కు వెంకటేష్ దోత్రే కు ఫోన్లో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ రామ్మోహన్, కౌటాల సిఐ ముత్యం రమేష్, విద్యార్థి కుటుంబానికి ఔట్సోర్సింగ్ లో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## జోరుగా కొనసాగుతున్న ఏబీవీపీ సభ్యత్వ నమోదు







**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 28 జూన్ (ప్రజా జ్యోతి):** అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నంత పాఠశాలలో సింగర్ బేస్ సరస్వతి మాత పూజ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తు చౌదరి చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే పాఠశాలలో జిల్లా కన్వీనర్ నరేష్ ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏబీవీపీ సభ్యత్వ నమోదు చేయడం యొక్క ముఖ్య ఉద్దేశం అఖిల భారతి విద్యార్థి పరిషత్ యొక్క లక్ష్యం జాతి పునర్నిర్మాణం అంటే ఈ దేశ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడం మరియు ఈ దేశంలో ఉన్న ధనవంతుడు పిల్లలు ఏ విధమైన విద్య అభ్యాశిస్తుందో ఈ దేశంలో ఉన్న చిట్టచివరి ఆ విద్యార్థి కూడా అదే విద్యను అందించడం ఈ దేశంలో ఏబీవీపీ జాతీయ వాదులను తయారు చేసే ఒక కర్మాగారంలో పనిచేస్తూ ఉంది అదేవిధంగా దేశ యువత జాతీయ వాదం వైపు నడవడం దేశాన్ని విశ్వ గురువా నేర్పడంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించు విద్యార్థులకు బంగారు భవిష్యత్తు గా మార్చే విధంగా తయారు కావాలన్నదే దీని ఉద్దేశం అదే కాకుండా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు జాతీయ జెండా కోసం కూడా ఈ తెలంగాణ రాష్ట్రంలో 44 మంది విద్యార్థి నాయకులు నక్సలైట్ల చేతుల్లో వీర మరణం పొందడం జరిగింది. కాబట్టి దేశంలోని ప్రతి విద్యార్థి కూడా జాతీయ భావజాలం వైపు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్,హాస్టల్ ఇన్చార్జ్ ఓంకార్, ఇంతియాజ్, చరణ్ రెడ్డి,వివేకానంద, శివకుమార్, నాగరాజ్, నవీన్ కార్యకర్త మిత్రులు పాల్గొన్నారు.

## గో సంరక్షణ చట్టాలు పకడ్బందీగా అమలు చేయండి

– పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేసిన విశ్వహిందూ పరిషత్ భజరంగదళ్ సభ్యులు




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 28 (ప్రజా జ్యోతి):** శనివారం స్థానిక మఖ్తల్ పట్టణ కేంద్రంలో రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి,మత్స్య, క్రీడలు యువజన సర్వీసులు శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిని ఆయన నివాసంలో నారాయణపేట్ జిల్లా విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి కన్నా శివకుమార్, మరియు భజరంగ దళ్ జిల్లా ప్రముఖ్ శ్రవణ్ కుమార్,గోరక్ష ప్రముఖ్ సందీప్ నారాయణపేట్ జిల్లా విశ్వహిందూ పరిషత్,భజరంగ్ దళ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కాషాయ కండువాతో ఘనంగా సన్మానించి తెలంగాణ రాష్ట్రంలో గో సంరక్షణ చట్టం అమలు చేయాలని కోరుతూ ఆయనకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా నడుస్తున్న గోవధశాలలను తక్షణ మూసివేయాలని, ఆక్రమణలో ఉన్న గోచర భూములను విముక్తి చేయాలని, ప్రస్తుతం రాష్ట్రంలో,జిల్లాలలో గుర్తింపు పొందిన గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గోశాలలను ఏర్పాటు చేయాలని, దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాలలో కూడా గోశాలలు ఏర్పాటు చేయాలని,గో ఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులకు మరియు గోపోషకులకు తగిన ప్రోత్సాహకాలు అందించాలని, వేద కాలం నుండి ఆరాధ్య దేవతగా, సకల దేవతలకు నిలయంగా, దేశ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిపుష్టితో మొదలుకొని పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయంతో పాటు సకల మానవాళి ఆరోగ్య రక్షణకు ఆధారమై సకల దేవతలకు నిలయమైన గోమాతలను రక్షించి తెలంగాణ రాష్ట్రంలో గోవధ జరగకుండా గోసంరక్షణ చట్టం పకడ్బందీగా అమలు చేసి గోమాతలను కాపాడాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ సభ్యులు వి.భీమ్ రెడ్డి, జిల్లా సహకార దర్శి డి.భాస్కర్ రెడ్డి, భజరంగ్ దళ్ జిల్లా సహ ప్రముఖ్ పసుపుల భీమేష్,భజరంగ దళ్ ప్రఖండ ప్రముఖ్, బి.రాహుల్, శ్రీనివాసులు, అనిల్,పరశు రాం, సురేష్, రాము, దితరులు పాల్గొన్నారు.

## విద్య సమాజంలో గౌరవాన్ని పెంపొందిస్తుంది: జి సురేష్






**మల్దకల్ జూన్ 28(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పి.యం.శ్రీ.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించడమైనది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థినీ,విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ,విద్య సమాజంలో గౌరవాన్ని పెంపొందిస్తుందని, పాఠశాల యందు విద్యార్థులు నడుచుకోవాల్సిన విధానం ను వివరించారు.చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరైనప్పుడే పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తారని ఎంఈవో జి.సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పద్యాలు, పాటలు, నృత్య ప్రదర్శనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు అలరించారు.పాఠశాల పి.యం.శ్రీ సెల్ఫీ పాయింట్ వద్ద మాట్లాడుతూ, ఫోటో దిగుతూ నూతన అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 28 (ప్రజా జ్యోతి):** శనివారం మఖ్తల్ మండల కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాలు నిల్వ ఉంచిన, అమ్మిన, అక్రమ రవాణా జరగకుండ మఖ్తల్ పట్టణంలో మత్తు పదార్థాలు నిర్మూలించడానికి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పా నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేశ్, కానిస్టేబుల్ నరేష్ లు పాల్గొన్నారు.





## కురుస్తున్న వాన.. మురిసిపోతున్న రైతన్న..

– పొలం పనులు చేస్తున్న రైతులు..





**దేవరకద్ర జూన్ 28 ప్రజాజ్యోతి** చినుకమ్మ వాన చినుకమ్మ... నేల కన్నీరు పెడుతుంది చూడమ్మా... కరుణించి ఒకసారి రావమ్మ... మా కష్టాలన్నీ తీరు తాయమ్మ అన్నట్టుగా.. నియోజకవర్గంలో జోరుగ ఇటీవల కూర్చున్న వానలతో తడిసి ముద్దయింది. దుక్కు దున్ని పత్తి గింజలు నాటి వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతన్నల పాలిట వర్షం వరంగా మారింది. గత వారం రోజుల నుంచి వరి, పత్తి రైతులు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తూ ఎదురుచూస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల నుంచి వ్యాప్తంగా అన్ని మండలాల్లో వర్షం కురుస్తుండడంతో రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. వరి రైతులు ఎండుతున్న నారుమడులు చూసి ఆందోళన పడుతున్న సమయంలో వరుణ దేవుడు కరుణించటంతో రైతులు కళ్ళల్లో ఆనందం అంతా ఇంతా కాదు, వ్యవసాయ సీజను ప్రారంభం కావడంతో రైతులకు ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని, గ్రామీణ ప్రాంతంలో పూర్తిస్థాయిలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఈ వర్షం చానా ఉపయోగపడుతుందని మేధావులు అంటున్నారు.

## నరేష్ శెట్టిని ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరు కూడా దైవ దర్శనానికి వెళ్లాలి



**దేవరకద్ర జూన్ 28 ప్రజా జ్యోతి** వికలాంగుని చూసుకొని ప్రతి ఒక్కరు కూడా సమాజంలో నరేష్ శెట్టి ఆదర్శంగా తీసుకొని తప్పని సరిగా దైవదర్శనానికి వెళ్లాలని మాజీ ఎంపీటీసీ వెంకటేష్ అన్నారు. శనివారము మండల కేంద్రంలో స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో దేవరకద్ర వాస్తవ్యుడు మైలాపురం నరేష్ శెట్టిని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని చిన్న చూపు వలన చిన్నప్పటినుండి అతనికి రెండు కాళ్లు పనిచేయకపోయినా బాధపడక చేతి కర్రల సహాయంతో ప్రతిరోజు తెల్లవారుజామున గ్రామంలో ఉండే ప్రతి దేవాలయానికి ఉదయాన్నే లేచి ఏడున్నర లోపలనే అన్ని దేవాలయాల్ని సందర్శించి వస్తారని ఆయన చెప్పారు. భగవంతుని యొక్క సేవలో తరించే వ్యక్తి ఇతను.ఇప్పుడున్న కాలంలో కాలు చేతులు మొదలగు అవయవాలు సక్రమంగా ఉన్నప్పటికీ కూడా చాలామంది కనీసము ఒకసారి అయినా దేవాలయానికి రానటువంటి వాళ్ళు చాలామంది ఉన్నప్పటికీ ఇతను మాత్రం కాలంతో సంబంధం లేకుండా ప్రతిరోజు దేవాలయాన్ని సందర్శించి దేవుళ్లను దర్శించుకుని అలాగా స్వామి వారి యొక్క సేవను చేస్తుంటారు. ఇతనిని చూసి చాలామంది నేర్చుకోవలసినటువంటి గొప్ప విషయాలు చాలా ఉన్నాయి అని గ్రామ ప్రజలు చెబుతూ ఉంటారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సంజీవ చారి, మాజీ ఎంపిటిసి వెంకటేష్, మాజీ దేవస్థానం చైర్మన్ భాస్కర్ రెడ్డి, హమాలీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వా లక్ష్యం

– రైతులకు ఉచిత కంది విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 28 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతోనే రైతులను అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు ఉచిత కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలో రైతులు సమన్వయంతో కమిటీలు ఏర్పాటు చేసుకొని సమావేశాలు నిర్వహించి ఈ ప్రాంతాలోని రైతులకు మేలు జరిగే విధంగా రైతులు వ్యవసాయంలో దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిలుగు కంది విత్తనాలు ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల పరిశోధనలో ఉత్పత్తి చేయబడ్డ విత్తనాలను రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నామని రైతులు పంటలు పండించి ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రతి రైతు విత్తనాలను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదగాలన్నారు. రానున్న రోజుల్లో రైతు సంక్షేమానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వ్యవసాయ అధికారుల శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటిస్తూ వ్యవసాయంలో మార్పులకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా మంత్రి డా.వాకిటి శ్రీహరి రైతులకు సూచించారు. రైతులంతా ఆర్థికంగా బలపడాలన్నదే రైతుబిడ్డగా తన లక్ష్యమన్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నగేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి, ఏఈఓలు విజయ్, వీణ, యోగేశ్వరరెడ్డి, చందన, వైష్ణవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ కుమార్ గుప్తా, బోయ రవికుమార్,కావలి ఆంజనేయులు,బోయ వెంకటేష్,చెన్నయ్య గౌడ్, గోవర్ధన్,హేమ సుందర్, టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ పిహెచ్‌సిలో మెగా హెల్త్ క్యాంప్



**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 28 జూన్ (ప్రజా జ్యోతి):** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఇట్టి మెగా హెల్త్ క్యాంపులో టీబీ ఎంబీఏ టీవీ ఏ ఆర్ బి ఎస్ వీడిఆర్ఎల్ ఎస్పీ బీపీ లాంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు పూర్తిస్థాయిలో ఇవ్వడం జరుగుతుందన్నారు. టీబీ వ్యాధులకు ప్రత్యేకంగా ఎక్సరేలు కూడా తీయడం జరుగుతుందని అన్నారు. పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్న వారికి పూర్తిస్థాయిలో మందులు ఉన్నాయని అన్నారు. ప్రజలందరూ ఈ క్యాంపులు సద్వినియోగం చేసుకొని మీ ఆరోగ్యాలను జాగ్రత్తగా కాపాడు కోవాలని సూచించారు. ఇట్టి హెల్త్ క్యాంపులో డాక్టర్ శృతి, డాక్టర్ ప్రతిభ భారతి, టీవీ సూపర్వైజర్ శ్రీధర్ ప్రసాద్, ఏఎన్ఎం అనురాధ ముస్కాన్, డబ్ల్యూ టి దశరథ్, ఆశ వర్కర్స్ అంజమ్మ, కృష్ణవేణి, నర్సమ్మ, కల్పన,వెంకటేశ్వరి, జయ, రేణుక ప్రజలు పాల్గొన్నారు.



## అడ్డాకులలో సిసిరోడ్డు పనులు ప్రారంభం



**అడ్డాకుల. జూన్ 28 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులు సిమెంటు రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట శ్రీహరి, డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, పట్టణ అధ్యక్షులు పరుష రాములు, మదనాపురం మార్కెట్ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి , సీనియర్ నాయకులు బాలయ్య, రాములు, ఆజం, నాయకులు వేగనాథ్, ప్రశాంత్ రెడ్డి, రాములు, రంగారెడ్డి, వెంకటయ్య, రామన్న, మోహన్, శేఖర్, పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేయాలని ఎంపీడీవోకు నోటీసు అందించిన కార్మికులు



**దేవరకద్ర జూన్ 28 ప్రజాజ్యోతి** తెలంగాణ ప్రగశిల గ్రామపంచాయతీ కార్మిక సంఘం కౌకుంట్ల మండలం గ్రామపంచాయతీ కార్మికులు మండలంలోని కార్మికులందరికీ వచ్చేనెల జూలై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని చెప్పి శనివారం ఎంపీడీవో కి సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. సాంబశివుడు టియుసిఏ జిల్లా కార్యదర్శి బాలరాజు వెంకటయ్య వెంకటేష్, చెన్నమ్మ శీను అంజమ్మ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌ను సన్మానించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**దేవరకద్ర జూన్ 28 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీకి కొత్తగా కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నరేష్ బాబును బలుసు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట చంద్రమౌళి శనివారము కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అభివృద్ధి కోసం తాము అన్ని విధాల సహకారాలు అందిస్తామని చంద్రమౌళి తెలిపారు. సన్మానం చేసిన వారిలో ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 28:** గద్వాల జిల్లాగద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో పాస్టర్ సుజ్ఞానం ఆహ్వానం మేరకు ప్రభాకర్ వెడ్స్ ఎస్తేర్ ల,వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బాస్ హనుమంత నాయుడు. ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు, పరశురాముడు, సిద్దు, ముని మౌర్య, రాజు, ప్రభాకర్, మునేప్ప, ప్రతాప్, కామేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజా జ్యోతి వార్తకు స్పందన

పారిశుద్ధ్య పనులు ప్రారంభం





**దేవరకద్ర జూన్ 28 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీలో పడకేసిన పాశుద్ధ్యం అనే వార్త శనివారము ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితం కావడంతో ఆ వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి గ్రామంలో జెసిబి ద్వారా పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఇకముందు పనుల విషయంలో ఎటువంటి జాప్యం ఉండదని అధికారులు తెలిపారు. మున్సిపల్ కార్మికులు కూడా వాడవాడలో పేర్కొని పోయిన డ్రైనేజీ ను తొలగించారు.

## పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా నివాళులర్పించిన నాయకులు




**భీమదేవరపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పి.వి.నరసింహారావు ప్రధానిగా ప్రవేశపెట్టిన అర్థిక సంస్కరణలు వల్ల ప్రపంచదేశాలలో భారత్ సుస్థిర స్థానాన్ని పొందిందని భీమదేవరపల్లి యంఆర్ఓ రాజేశ్ తెలిపారు. పి.వి.స్వస్థలం వంగర గ్రామంలో పి.వి.ప్రభాకర్ రావు సౌజన్యంతో పి.విమ్యూజి యం ప్రాంగణంలో నిర్వహించిన స్వర్గీయ పి.వి.104వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పి.వి.పాలన అనంతరం కొనసాగుతున్న ప్రభత్వాలు ఆయన చూపిన బాటను అనుసరిస్తూ ముందుకు సాగుతున్న విషయాన్ని గుర్తు చేశారు.సాఫ్టవేర్ రంగం పి.వి.చొరవే తాను జమ్మికుంట వాసిగా విద్యార్థి దశలో పి.వి.గురించి విన్నానని ఒక అధికారిగా ఆయన జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఒక వరంగా భావిస్తున్నాని తెలిపారు.నేటి తరం యవత ప్రజలు పి.వి.జీవిత పాటాన్ని జీవన యానంలో ఒక భాగంగా స్వీకరించాలని రాజేశ్ కోరారు. అతిథి ప్రముఖులు పి.వి.సోదరుని కుమారుడు పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పి.వి.జయంతి, వర్థంతి కార్యక్రమాలు ప్రభుత్వ పరంగా వంగరతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీని వల సూర్యచంద్రులు వున్నంతవరకు ఆయనను కీర్తించే అవకాశం వుంటుందని తెలిపారు. పి.వి.కుటుంబానికి చెందిన వ్యక్తిగా బాల్య జీవితంలో పి.వి నడచిన తీరు,దేశంకోసం అయన పడే తపన గ్రామాల అభివృద్ధి కొరకు అలోచన చేసే తత్వ గమనించే వాడినని తెలిపారు. ఆయన ఒక ప్రయోగ శాల రైతాంగం కేవలం వ్యవసాయాధారిత పంటలపై ఆధారపడొద్దని యితర పంటలపై ఆసక్తి చూపే విధంగా వంగరలో పాడిపరిశ్రమ, చెరకు, పత్తి, కోళ్ల పరిశ్రమ తానే చేపట్టి మార్గదర్శకులుగా వున్న మహోన్నతమైన వ్యక్తి పి.వి.అని కొనియాడారు.రాష్ట్ర మంత్రిగా ఆశ్రమ పాఠశాలలు, ముఖ్యమంత్రిగా భూసంస్కరణలు,కేంద్ర మంత్రిగా నవోదయ పాఠశాలలు, ప్రధానమంత్రిగా ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ దశ దిశ మార్చారని తెలిపారు. అంతకుముందు పి.వి.నగర్ కూడలిలో గల కాంస్య విగ్రహానికి, పివి.మ్యూజియం ప్రాంగణంలో వున్న విగ్రహానికి పలువురు పూలమాలలు సమర్పించి ఘన నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో కండె సుధాకర్,ఎ.గోపాల్ రెడ్డి,మారెం సతీష్, బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్, శ్రీరమోజు మొండయ్య సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు లింగమూర్తి, రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అయిలయ్య, ఊసకోయ ప్రకాశ్ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఒల్లాల రమేశ్, సతీష్ రెడ్డి, గజ్జెల రమేశ్, తిరుపతి రెడ్డి, చంద్రారెడ్డి, మారెం సతీష్ మల్లారెడ్డి, అమల, లచ్చవ్వ, సంధ్య బుచ్చిరెడ్డి, మ్యూజియం ఇన్చార్జ్ లక్ష్మీకాంతరావు, బిఆర్ఎస్ నాయకులు వారి యొక్క స్మృతి వనాన్ని పూర్తి చేయకపోవడం నిజంగా బాధాకరం. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా వారి యొక్క స్మృతి వనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు పివి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఊసకోయిల కిషన్, నోముల బిక్షపతి, కంకల సదానందం, శనిగరపు ఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్, అయితా సాయి తేజ, గాజుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయ దుందుబి మోగించాలి

### మాజీ జెడ్పీటిసి రంగు కుమార్ గౌడ్




**రాయపర్తి, జూన్ 28, ప్రజాజ్యోతి :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసి విజయ దుందుభి మోగించాలని మాజీ జెడ్పీటిసి రంగు కుమార్ గౌడ్ అన్నారు. శనివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం, తిరుమలాయ పెల్లి, రాగన్న గూడెం, పేరుకవేడు గ్రామలలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీల నాయకులు. ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్, బొమ్మెర వీరస్వామి, డోకుడు దేవేందర్ తాజా మాజీ సర్పంచ్ చెడు పాక కుమార్, చిన్నాల రాజబాబు, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కంది ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి,తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, అలకుంట రాజేందర్, నాగపూరి సోమయ్య మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్ల స్వామి, చందు రామ్, చందు సతీష్ స్థానిక నాయకులు అయిన చెడుపాక యాకయ్య, పసునూరి యకూబ్ రెడ్డి, తాళ్లపెల్లి మల్లేష్, చెడుపాక రవి, చెడుపాక ఉప్పలయ్య, గారే ప్రశాంత్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదమ్ములపై దాడి.. ముగ్గురిపై కేసు నమోదు

**ఆత్మకూరు, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** అన్నదమ్ములపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి శనివారం తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంలో అన్నదమ్ములపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు గ్రామానికి చెందిన తనుగుల రాజును శనివారం తెల్లవారుజామున బరుపట్ల రాజు, అన్వేష్, శ్రవణ్ లు కలిసి దాడి చేశారు. దాడి విషయాన్ని తన సోదరుడు రఘుకు ఫోన్ చేసి చెప్పడంతో ఘటనా స్థలానికి వచ్చాడు. 'మా అన్నను ఎవరు కొట్టారు..?' అని రఘు ప్రశ్నించడంతో అతనిపైనా ఆ ముగ్గురు ఇనుప రాడ్డు, కర్రలతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన రఘును వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

## స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్
### భద్రకాళి బండ్ పనుల పరిశీలన




**వరంగల్ సిటీ, జూన్ 29 (ప్రజాజ్యోతి):** భద్రకాళి బండ్ పై పూర్తయిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీ లించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా భద్రకాళి బండ్‌పై ఎబిసిడి జోన్ల వారీగా ఇప్పటికే పూర్తి చేసిన పనులను వాటి అంచనా వ్యయాలతో పాటు సమగ్ర వివరాలను కమిషనర్ ఇంజనీరింగ్ స్మార్ట్ సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొంది వాగు నుండి వచ్చే నాల తో పాటు పోతన జంక్షన్ ప్రాంతం నుండి వచ్చే 12 మోరీల నాలలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా జోన్ లలో మిగిలిపోయిన ఎలక్ట్రికల్, సివిల్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లు శ్రీనివాస్, రవికుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్ ఓలేటి, శ్రీనివాసరాజు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, జూన్ 28, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం అంబేద్కర్ కాలనీ లో ఎమ్మార్పీఎస్ ఐత రాజుసోదరుడు ఐత చేరాలు కూతురు ఎమస్తా పుష్పలంకరణ కార్యక్రమం లో శనివారం పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ గ్రామం సర్పంచ్ గారే నరసయ, మాజీ ఎంపీటీసీ ఐతా రామచందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దరబోయిన సుధాకర్. బల్లెం యాదగిరి, యాదగిరిమండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినోదానికొస్తూ విషాదం

**– గేదెను తప్పించబోయి రోడ్డు ప్రమాదానికి గురైన యువకులు..**

**– ఒక యువకుడు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు..**



**మరిపెడ, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** సరదాగా ముగ్గురు మిత్రులు కలిసి సినిమా చూద్దామని ద్విచక్ర వాహనంపై ముగ్గురు మిత్రులు వస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై ఓ యువకుడు మృతి చెందగా మరియు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం క్రాస్ రోడ్ సమీపంలోని పత్తి మిల వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం బికుమల్ల గ్రామానికి చెందిన అంబదాసు సుశీల దంపతులకు కుమారుడు భజంత్రి గణేష్(23) తన తోటి మిత్రులు కుక్కల గణేష్ బాలిన గణేష్‌లతో కలిసి బైకుపై సినిమా చూద్దామని మరిపెడ మండల కేంద్రానికి శుక్రవారం రాత్రి బయలుదేరారు. ఈ క్రమంలో మరిపెడ మండలం గిరిపురం క్రాస్ రోడ్ సమీపంలోని పత్తి మిల్లు వద్ద గేదెలు ఒక్కసారిగా రావడంతో వాటిని తప్పించ క్రమంలో బైక్ అదుపుతప్పి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో గజంత్రీ గణేష్ తలకు,పొత్తికడుపు కణతపై బలమైన రక్తపు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మిగతా ఇద్దరూ క్షతగాత్రులు ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు తల్లి సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, జూన్ 28, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం అంబేద్కర్ కాలనీ లో శనివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఐత యాకయ్య ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుం డుగా వారిని పరామర్శించి, మరియు మాల కాలనీలో బల్లెం యాదగిరి అత్తమ్మ ఉబ్బని ఎల్లమ్మ ఇటీవల మరణించగా, శనివారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు ఉబ్బని సింహాద్రి, చందు రాము మాజీ సర్పంచ్ నరసయ్య మాజీ జడ్పిటిసి రామచందర్ రావ్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం పనులలో వేగం పెంచాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చిన్న కాళేశ్వరం పనులు ప్రగతిపై ఇరిగేషన్ , ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు మెగా కంపెనీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆధునీకరణలో ఉన్న చెరువుల, కాలువల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపు హౌస్ పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాల్లో లో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం చేయించాలని, భూసేకరణ పూర్తి అయిన గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులలో పురోగతిని పరిశీలించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ సూర్య ప్రకాష్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం ఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండ..



**ఎల్కతుర్తి జూన్ 28 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. లబ్ధిదారులైనటువంటి కెక్కెర్ల శ్రీనివాస్ కు 60 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, మాజీ ఉప సర్పంచ్, తంగేళ్ల ప్రవీణ్ కుమార్, రావుల గుండయ్య, బిల్లా ప్రభాకర్, ముచ్చ తిరుపతి రెడ్డి, గూటం సమ్మిరెడ్డి, పల్లె రాజయ్య గౌడ్, వేముల మనోహర్, ఆరెపల్లి సారయ్య, ఆరెపల్లి ప్రభాకర్, ఆరెపల్లి రాజయ్య, ఎండి మీరా సాబ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**హసన్ పర్తి, జూన్-28(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ వర్దన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా హసన్ పర్తి, హన్మకొండ మండలాల పరిధిలోని 81మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 81లక్షల 09వేల 396 రూపాయల విలువ గల చెక్కులను, అలాగే 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు 7లక్షల 20వేల 220 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, మెరుగు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ, 65వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ దివ్యరాణి, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు జోరిక పూల, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీర సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, పొన్నాల రఘు, అయ్యల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాట్ల విష్ణు, మదన్ గౌడ్, వీసం సురేందర్ రెడ్డి, , భూక్యా రాజు, తో పాటు ఎమ్మార్వో చల్లా ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీకి ఘన నివాళి



**హసన్ పర్తి, జూన్ 28 (ప్రజాజ్యోతి):** భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా 66వ డివిజన్‌లోని పీవీ విగ్రాహానికి వారి కుటుంబ సభ్యులతో కలిసి 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్,హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్‌లు పూలమాల వేసి పీవీకి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వల్లల శ్రీకాంత్, యూత్ నాయకులు వేల్పుల సాయి కుమార్, అనిల్, శోభన్,నాగరాజు, అన్నమాచార్య తదితరులు పాల్గొని పీవీ నరసింహారావుకి నివాళి అర్పించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




**భీమదేవరపల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** ఘనంగా మాజీ ఎమ్మెల్యే ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. శనివారం మండలంలోని ముల్కనూర్ లో గల ఆయన స్వగృహంలో జన్మదిన వేడుకలను కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనునిత్యం ప్రజల శ్రేయస్సు కోరుకునే నాయకుడు రైతు బాంధవుడు అన్నారు. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ముల్కనూర్ గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి 68 వ జన్మదిన వేడుకలు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ నాయకులు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు .ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండల కాంగ్రెస్ నాయకులు హాజరైనారు.

## బనక చెర్ల ప్రాజెక్టుపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు అర్ధరహితం

**– టీడీపీ పరకాల నియోజకవర్గం బాద్యులు కందుకూరి నరేష్**




**ఆత్మకూరు, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** బనకచర్ల ప్రాజెక్టుపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు అర్థరహితమని తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇద్దరు మాజీ సీఎంలు కేసిఆర్, జగన్ హయాంలోనే మిగులు జలాల, గురించి చర్చలు జరిగాయని తెలిపారు. నాటి ఒప్పందాన్ని నేడు ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్సీ కవిత అసత్య ఆరోపణలు చేస్తున్నారని, మండిపడ్డారు. ఏపీ సీఎం రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోరుకుంటున్నారని కాళేశ్వరం ప్రాజెక్టుపై, అసెంబ్లీ వేదికగా చర్చ పెడదామన్నా, సీఎం రేవంత్ రెడ్డి సవాలును టిఆర్ఎస్ స్వీకరించి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం, మీరు ఎన్ని గారడీ తైతక్క వేషాలు వేసిన ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని ఆయన ఏద్దేవ చేశాడు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూళ్లలో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు

**– ఫీజుల నియంత్రణ 91 జీవో అమలు చేయాలి**

**– డి బిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్**



**ఆత్మకూరు, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** ప్రైవేటు స్కూళ్లలో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ఫీజుల నియంత్రణ 91 జీవో అమలు చేయాలని డిబిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్ డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రైవేటు స్కూల్లో ఫీజుల నియంత్రణ 91 జీవో కనిపించట్లేదు ఎందుకంటే ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు 22 వేల నుంచి 30 వేల వరకు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నాడు. ప్రభుత్వం కల్పించిన జీవో 91 ప్రకారం ఎల్కేజీ 5వ తరగతి వరకు గ్రామీణ ప్రాంతాలలో 8000/– పట్టణ ప్రాంతాలలో 12000– తీసుకోవాలని ఉంది. ఇందుకు భిన్నంగా ఇష్టానుసారంగా ఫీజులు తీసుకోవడం తల్లిదండ్రులకు భారంగా మారిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు జీవో నెంబర్ 91 అమలు చేసే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పాఠశాలల్లో వేళల్లో ఫీజులు తీసుకొని కనీస సౌకర్యాలు కల్పించటం లేదని ఆరోపించారు. బ్రతకడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో పిల్లలను చదువు భారంగా మారుతుందని అనుకోలేదని పిల్లల తల్లిదండ్రులు పేదరికంలో ఉన్న అట్టడుగు స్థాయిలో ఉన్న పేదలకు అండదండగా ఉంటుందనుకుంటున్న ఈ ప్రజలకు భారంగా ఉండకుండా ఇప్పుడున్న విద్య కమిషన్ చర్యలు తీసుకోవాలని పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మచ్చిక సురేష్, ఐనబోయిన అజయ్, ఎల్లమ్మ, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే పద్మావతి

## కోదాడ నియోజక వర్గంలో 173 చెక్కులు, 58,52,500 రూపాయలు పంపిణీ

**కోదాడ టౌన్, జూన్ 28 (ప్రజా జ్యోతి):** పేదలకు కంటి రెప్ప కాంగ్రెస్ ప్రభుత్వం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శని వారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు.సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వానికి ఎంత





కష్టం వచ్చిన పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు ఆగవన్నారు. పే దలను కడుపు లో పెట్టుకొని చూసుకునే ప్రభుత్వం అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు.కోదాడ నియోజక వర్గం లో 173 చెక్కులు... 58,52,500 రూపాయలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమం లో ఇర్ల సీతారాంరెడ్డి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, తుమాటి నాగిరెడ్డి,చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు, రామాపురం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సత్యనారాయణ రాయబారపు వెంకటేశ్వర్లు, పాయలు కోటేశ్వరరావు, పులి సులోచన రావు, బానోతు అంబేద్కర్, నాన్ రాజు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**నాంపల్లి, జూన్,28(ప్రజా జ్యోతి):** కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేసేవరకు మోడీ ప్రభుత్వం పై కార్మికవర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శనివారం



మండల కేంద్రంలో జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ సమ్మె కరపత్రాల ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు.

# ఫ్యాక్టరీలలో సమాన పనికి సమాన వేతన చట్టాన్ని అమలు చేయాలి శీతల రోషపతి

**మఠంపల్లి జూన్ 28 ప్రజా జ్యోతి** వివిధ సిమెంట్ పరిశ్రమలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కిష్టపట్టే ఏరియా సిమెంట్ క్లస్టర్ కమిటీ సభ్యుడు టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల





రోషపతి సిమెంటు పరిశ్రమల యాజమాన్యాన్ని కోరారు.మఠంపల్లి మండలంలోని వివిధ సిమెంట్ పరిశ్రమలలో జూలై 9న దేశవ్యాప్త సమ్మె ప్రచారంలో భాగంగా వివిధ పరిశ్రమల కార్మికులను కలిసిన సందర్భంగా రోషపతి మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులు చేసేపనే మేము చేస్తున్నామని వారికి ఇచ్చిన వేతనంలో సగానికి తక్కువే మా కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వటం అన్యాయమని కార్మికులు చెప్పి వాపోతున్నారని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిన పరిశ్రమలలో యాజమాన్యం అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు.ఉద్యోగ భద్రత ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కనీస వేతనం నెలకు 26000 ఇవ్వాలని రిటైర్ బెనిఫిట్ తదితర డిమాండ్స్ తో జూలై 9,వ తేదీన దేశవ్యాప్త జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సమ్మెలో ప్రతి ఒక్కరు కాంట్రాక్ట్ కార్మికుడు పర్మినెంట్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ శీను రామకృష్ణ అజార్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని సంతోషంగా గడపాలి

## పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలి

**కోదాడ టౌన్, జూన్ 28 (ప్రజా జ్యోతి):** విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. శనివారం సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి. శ్రీనివాసరావు అధ్యక్షతన జూన్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్ అయిన తర్వాత ఇంటి వద్ద ఒంటరిగా గడపకుండా ప్రతిరోజు సంఘ కార్యాలయానికి వచ్చి ఆట,పాటలతో సంతోషంగా గడపాలన్నారు. కోదాడ యూనిట్ వారు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం జన్మదిన వేడుకలు జరుపుకునే వారిని కేక్ కట్ చేయించి శాలువా, మెమెంటో, పూల



బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి. శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, బొల్లు. రాంబాబు, పొట్ట జగన్మోహన్, హనుమారెడ్డి, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, నరసయ్య, భ్రమరాంబ,శోభ, రఘువర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

## వాడవాడల జెండా ఎగురవేసి మాదిగల ఐక్యతను చాటుదాం

**కోదాడ టౌన్, జూన్ 28 (ప్రజా జ్యోతి):** జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణకై మాదిగ బిడ్డలు అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వర్గీకరణ కై జరిగిన పోరాటంలో తమ మాదిగ జాతి బిడ్డలు ఎంతోమంది అమరులయ్యారని వారి త్యాగాల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధించామని తెలిపారు. వర్గీకరణ అనంతరం మొదటిసారిగా జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వాడ వాడల పార్టీ దిమ్మెలకు రంగులు వేసి జెండాలు ఆవిష్కరించి పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే అసెంబ్లీలో వర్గీకరణ చట్టం అమలు చేసినందుకు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొల్లపోగు స్వామి, ఎమ్మెస్ఎఫ్ కోదాడ నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు,కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్,మండల నాయకులు సోమపొంగు శ్రీను, మాడుగుల రాహుల్, గుండెపంగు నాగేంద్రబాబు, భాను, విక్కీ, సాయి హేమంత్, ములుగురు నాని, వినయ్ కుమార్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ ఆందోళన సమ్మెను జయప్రదం చేయండి

## కార్మిక సంఘం నాయకుడు ధనుంజయ నాయుడు పిలుపు

**మఠంపల్లి, జూన్ 28 ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్దమైన నాలుగు లేబర్ కోడ్ లను



తక్షణమే రద్దు చేయాలని,ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని,దానిలో భాగంగానే జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని,అట్టి పిలుపుని మఠంపల్లి మండలంలో జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు.బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి,కార్మిక భద్రత కి,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం మూజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అన్నారు.కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి,వారి ఆదాయాలను మరింత రెట్టింపు ఛేయడానికి,కార్మిక వర్గం రక్త మాంసాలను పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.ఇప్పటికే దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రుడుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడాది పాలను పూర్తైనా సందర్భం లో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా,కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపునయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం దామెరలో పర్యటించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**నాంపల్లి, జూన్,28(ప్రజా జ్యోతి):** క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం నాంపల్లి మండలంలోని దామెర గ్రామానికి ఉదయమే చేరుకుని పలు వీధుల్లో తిరుగుతూ గ్రామాభివృద్ధి కొరకు ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ వెంటనే అధికారులను పిలిచి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీలు రోడ్లు పరిశీలించారు. వెంటనే మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామ కార్యదర్శి నీ పిలిపించి వారం రోజులలో డ్రైనేజీ క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ విషయంలో దామెర గ్రామాన్ని రోల్ మోడల్ గా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల వద్దకు వెళ్లి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మరి కొంతమందికి ఇల్లులు రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురా నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారనే జాబితాను సిద్ధం చేయాలని స్థానిక నాయకులకు చెప్పారు.ఎంతమంది నిజమైన లబ్ధిదారులు ఉంటే అంతమందికి రెండవ విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.అదేవిదంగా అనారోగ్యం పాలైన ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి చికిత్సకు సహాయం చేస్తారని హామీ ఇచ్చారు.. మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులతో మాట్లాడి దామెర గ్రామంలో ఎటువంటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. దామర గ్రామ పర్యటనలో శాసనసభ్యులతో పాటు అన్ని శాఖల మండలాధికారులు, అన్ని శాఖల గ్రామీణ అధికారులు, నాంపల్లి మండల ముఖ్య నాయకులు, దామెర గ్రామ ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# మూడు నెలల రేషన్ బియ్యం లబ్ధిదారులు తీసుకోవాలి

**తుంగతుర్తి, జూన్ 28, (ప్రజా జ్యోతి):** రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ఈనెల 30 లోపు మూడు నెలలకు



సంబంధించిన రేషన్ బియ్యాన్ని తీసుకోవాలని సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ మహిళ సహకార సూపర్ బజార్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ తో పాటు రికార్డులను పరిశీలించారు. ఈనెల 30 వరకు రేషన్ కార్డుదారులకు మూడు నెలల సంబంధించిన రేషన్ బియ్యం అందజేయడం జరుగుతుందని, రేషన్ కార్డ్ దారులు ప్రతి ఒక్కరు సరుకులను తీసుకోవాలని, అన్నారు. రేషన్ కార్డుదారులకు ఎవ్వరికి కూడా ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు చూడాలని, రేషన్ కార్డుదారులందరికి బియ్యం అందజేయాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. వారి వెంట తహశీల్దార్ దయానందం, నిర్వాహకులు అంబటి రాములు ఉన్నారు.

# నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**నాంపల్లి, జూన్ ,28(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు వృత్తి విద్యా శిక్షణ నైపుణ్యం కళాశాల ఏర్పాటు చేయాలని శనివారం దామెరలో పర్యటిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ కలిసి వినతి పత్రం సమర్పించారు. డిగ్రీ కళాశాల అందుబాటులో లేకపోవడంతో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్ళలేక సరైన సదుపాయాలు లేక మధ్యలోనే చదువు ఆపేస్తున్నారని తెలిపారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి):** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు మునుకుంట్ల చంద్రమౌళి అన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలో శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్దిదారులు ఒంటెద్దు రాములు 20,000 జూలూరు ధనంజయ గౌడ్ 44,000 రూపాయలు చెక్కులను మాజీ కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవా దేవస్థానం చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్ పుట్టపక రమేష్ గౌడ్ మునుకుంట్ల బాలరత్నం పోచయ్య నర్సింహా రఘు కారింగ్ శ్రీను గుండ్ల వేణు కుమార్ మునుకుంట్ల రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పూచ్చుకున్న అంజన్ గౌడ్

**కోదాడ టౌన్, జూన్ 28 (ప్రజా జ్యోతి):** (టీయూడబ్ల్యూజే 143) యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఇటీవల తన పదవులకు రాజీనామా చేసిన విషయం



విధితమే.అంజన్ గౌడ్ శనివారం కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.అంజన్ గౌడ్ తో పాటు పుట్టా వెంకటేష్, సురేష్ నాయక్, గుండు మధు లను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.జర్నలిస్టుల యూనియన్ నాయకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా అంజన్ గౌడ్ విశేషమైన సేవలను అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.అంజి పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి ద్రోహదపడుతుందన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేయగలిగే వ్యక్తి అంజన్ గౌడ్ అని కొనియాడారు. గత కొన్ని ఏండ్లుగా అంజన్ గౌడ్ ను చూస్తున్నానని జర్నలిస్టు యూనియన్ నాయకుడిగా జర్నలిస్టులను ఏకతాటిపై నడిపి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారని తెలిపారు. పార్టీకి వారి అవసరం తప్పనిసరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అంజన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎంఎల్ఏ ఎన్.పద్మావతి రెడ్డి చేస్తున్న అభివృద్ధి ఎనలేనిదని కొనియాడారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎం.ఏ. జబ్బార్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, దేగ కొండయ్య, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాధినేని అప్పారావు,పంది తిరపయ్య, సిరికొండ శ్రీనివాస్, తంగెళ్ళపల్లి లక్ష్మణ్, కాసర్ల సత్యారాజ్, మాతంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమ సంగం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పివి నర్సింహారావుకు నివాళులు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జూన్ 28:** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంగం ఆధ్వర్యంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాని "భారత రత్న"పీవీ నరసింహ రావు గారి 104వ జయంతి సందర్భంగా నిజామాబాదు నగరం లోని బోర్గం పి చౌరస్తా లో గల పీవీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిడం జరిగినది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి గా నిజామాబాదు నూడా చైర్మన్ కేశ వేణు . మరియు ఓలంపిక్ సంగం జిల్లా అధ్యక్షులు మాజీ నూడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డి .బ్రాహ్మణ సంగం అధ్యక్షులు శశికాంత్ కులకర్ణి. గౌరవ అధ్యక్షులు కంజర్కర్ భూపతిరావు.ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు.ఉపాధ్యక్షులు కోళవి విజయకుమార్. కోశాధికారి మిలింద్ . సంయుక్త కార్యదర్శి. నాలం రమేష్. పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించిడం జరిగినది నూడా చైర్మన్ కేశ వేణు .మరియు ఓలంపిక్ సంగం జిల్లా అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి మాట్లాడుతు మన తెలంగాణ ముద్దు బిడ్డ బహు భాషా కోవిధుడు ఆర్థిక సంస్కారణాలను ప్రవేశ పెట్టిన మహనీయుడు అని వారిని మనం అందరం ఎల్లవేళల గుర్తుంచుకొని వారి అడుగు జాడల్లో నడవాలని కొనియాడారు. సంగం అధ్యక్షులు శశికాంత్ కులకర్ణి మాట్లాడుతూ బ్రాహ్మణ ముద్దు బిడ్డ అపర చాణక్యుడు మన పీవీ నరసింహ రావు అని వారికి "భారత రత్న" తో గతం లోనే కేంద్ర ప్రభుత్వం సత్కారించడం మా బ్రాహ్మణ జాతికి గర్వ కారణమని కొనియాడారు. ఈకార్యక్రమంలో సంగం మాజీ అధ్యక్షులు కిరణ్ దేశ్ ముఖ్. పుల్కల్ రమేష్. లక్ష్మి నారాయణ భరద్వాజ్. జయంత్ రావు. మల్లికార్జున్. లక్ష్మికాంత్. అప్పాలా కిష్టయ్య. అమర్. తదితరులు పాల్గొన్నారు

## ల్యాబ్ సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలి



**మోపాల్ ప్రజా జ్యోతి జూన్ 28:** మోపాల్ మండలంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల, కంజరలో ఈరోజు పి ఎం శ్రీ లో భాగంగా 13.50 లక్షల అంచనా విలువతో నిర్మించబడేటువంటి సైన్స్ ల్యాబ్ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి విచ్చేసి శంకుస్థాపన గావించడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన సందర్భంలో ఉన్నత విద్యలో భాగంగా నిర్మించబడు తున్నటువంటి ఈ సైన్స్ ల్యాబ్ ను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులు కోరినటువంటి మంచినీటి వసతికై ఆర్వో వాటర్ ప్లాంట్ యొక్క నిర్మాణ కార్యక్రమాలు వెంటనే చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అదనపు మరుగుదొడ్ల నిర్మాణం గురించి కూడా చర్చించడం జరిగింది. విద్యార్థులతో పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాల గురించి ముచ్చటించి చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం మరియు సౌకర్యాలు చూసి ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బందినీ అభినందించడం జరిగింది. పీఎం శ్రీ లో భాగంగా తమ పాఠశాలలో సైన్స్ లాబ్ మరియు అదనపు మరుగుదొడ్ల నిర్మాణం కార్యక్రమం చేపడుతున్నందుకు ప్రిన్సిపాల్ జి విజయ లలిత హర్షం వ్యక్తం చేశారు. తమ విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఈ ల్యాబ్ ఎంత దోహదపడుతుందనీ పత్రికాముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జెమ్ సింగ్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాఠశాల ఎస్ వి పి రూపాని, జే వి పి సునీత, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నందిపేట పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం





**(నందిపేట) ప్రజా జ్యోతి జూన్ 28:** నందిపేట హైస్కూల్‌కు పూర్వ విద్యార్థులు సరోజ%-%ఉల్లి సుధాకర్ గౌడ్ దంపతులు లక్ష రూపాయల విలువైన డిజిటల్ గ్రీన్ బోర్డులు, సౌండ్ సిస్టమ్‌ను శనివారం విరాళంగా అందించారు. ఈ బోర్డులు ఏడు తరగతులకు ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా ఉల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, "ఈ పాఠశాలే నాకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ నేర్పింది. అందువల్లే జీవనంలో ఉన్నత స్థాయికి ఎదిగాను. ఎన్నో దేశాలు చూసినా, ఎంత ఎదిగినా చిన్ననాటి ఊరు, బడి జ్ఞాపకాలే వెంటాడుతాయి. అందుకే ఈ చిన్న కానుక ద్వారా నా బడికి సేవ చేయడం సంతోషంగా ఉంది," అని అన్నారు. ఎల్లప్పుడూ పాఠశాల అవసరాలకు సహకరించడానికి తాము సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 28.** మాచారెడ్డి మండల మైనారిటీ విభాగం మాజీ అధ్యక్షులు జహంగీర్ నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ వారి కుటుంబాన్ని శనివారం గజ్యానాయక్ తాండలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి 25000/- ఆర్థిక సహాయం చేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి భరోసానిచ్చారు ఆయన వెంట మాజీ జడ్పిటిసి మినికిరి రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పగడల బాలచంద్రం,జనరల్ సెక్రెటరీ రాజా గౌడ్, గోవింద్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, గజ్యానాయక్ తండా మాజీ సర్పంచ్ హంజానాయక్, మాజీ ఉప సర్పంచ్ తోకల కిషన్, మాజీ మండల కోప్షన్ అబ్దుల్ ఖాన్, గ్రామ జనరల్ సెక్రెటరీ భుక్యా భాస్కర్, మాచారెడ్డి యూత్ అధ్యక్షుడు చల్ల కృష్ణ, కకుల గుట్ట మాజీ సర్పంచ్ హెంలా నాయక్, లచ్చ పేట మాజీ ఎంపీటీసీ బుస శ్రీనివాస్, ఘన్పూర్ మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్ యాదవ్, నాయకులు అక్కపూర్ రమేష్,దేవరాజు, నాగరాజు, అజీజ్, తుమ్మ శ్రీనివాస్, అగుళ్ల లీల తదితరులున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 28** కామారెడ్డి జిల్లా బీబీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తుజల్పూర్ గ్రామం నుండి ఆకారం గ్రామానికి వెళ్ళు దారిలో అనగా తుజల్పూర్ గ్రామ శివారులో కూడవెల్లి బ్రిడ్జి కింద నీటి గుంటలో ఒక గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం కలదు అట్టి వ్యక్తి వయస్సు అందాద 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉండును, మరియు బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ బ్లాక్ కలర్ షర్ట్ కలదు. చెవులకు పోగులు కలవు. రెండు చేతుల మట్టలపైన టాటూ లు కలవు, ఎడమ చేతిపై త్రిశూలం గుర్తు కలదు, ఎడమ చేతి పైన సతీష్ అనే పేరు కలదు, కుడి చేతి పైన ప్రకాష్ అనే టాటూ కలదు, కుడి భుజం పైన నుండి ముందు ఛాతీ భాగం వరకు పాముల యొక్క టాటూలు కలవు, కుడి వైపున చెవి కింది మెడ పైన ఐ లవ్ యు మామ్ అని టాటూ కలదు. సంఘటన స్థలానికి బీబీపేట్ ఎస్ ఐ ప్రభాకర్ చేరుకొని శవాన్ని బయటకు తీయించి పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించడం జరిగింది.



# రక్తదానం మహా ప్రాణదానంతో సమానం

### డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి జూన్ 28:** జమాల్పూర్ విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం దివంగత జర్నలిస్టు విఠల్ వ్యాస్ ఐదవ వర్ధంతి సందర్భంగా నిజామాబాదు రెడ్ క్రాస్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్ ,డాక్టర్ దన్ పాల్ వినయ్, డాక్టర్ సందీప్ రావ్ హాజరై మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకతను వివరించారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు..ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని వారు పేర్కొన్నారు..రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు.. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న జమాల్పూర్ విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ నిర్వాహకులను వారు అభినందించారు..ఈ సందర్భంగా 19 మంది రక్తదానం చేశారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్ ,ఆర్ అండ్ బి విశ్రాంత ఈఈ శ్రీమన్నారాయణ,రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.రాజేష్,జేసిఐ అలున్ని వైస్ చైర్మన్ జిల్లర్ విజయానంద్,నిజామాబాదు ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్,టీయూడబ్ల్యూజె ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు చింతల గంగాదాస్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల సంజీవ్, అర్వింద్ బాలాజీ,టీయూడబ్ల్యూజె 143 సంఘం జిల్లా పూర్వాధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్, విఠల్ వ్యాస్‌మెమోరియల్ సొసైటీ కోశాధికారి, జమాల్పూర్, ఈశ్వర్, ఉపాధ్యక్షులు డాక్టర్ కీర్తి,గోస్వివార్ సాయిప్రసాద్, అడికెర్ల మధుసూదన్, ఇంజమూరి మధు, సలహాదారులు ఏఎస్ సాంబయ్య,ఆశ నారాయణ, దయాకర్ గౌడ్, గోవిందరాజు, డాక్టర్ సందీప్, కార్యవర్గ సభ్యులు గౌతం, సంజీవ్, ఆనంద్ , సందీప్ రాజా, రాహుల్, జర్నలిస్టులు కర్క రమేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొలె జగన్నాథం జన్మదిన వేడుకలు







**(నందిపేట్) ప్రజా జ్యోతి జూన్ 28:** అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొలె జగన్నాథం జన్మదినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్‌లో చిన్నారులకు బిస్కెట్లు, ఆసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరు దీర్ఘాయుష్మంతో జాతి అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరుతూ విశ్వకర్మ నాయకులు నూనె గంగాధర్, ప్రశాంత్, నరసయ్య, రవి, నితీష్, రవితేజలు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి







**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 28.** పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు కాసేపు గణితం బోధించారు. విద్యార్థులచే బోర్డు మీద లెక్కలు చేయించారు. పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థి ప్రత్యేక దృష్టి సాధించి కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల మైదానం పరిశీలించి శారీరకంగా మానసికంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు చదువుతోపాటు ప్రతి విద్యార్థి క్రీడలలో తప్పక పాల్గొనాలని సూచించారు. ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు %ఉ% ఉ పాధ్యాయులు, ఇతర సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అలాగే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాఠశాల పరిసర ప్రాంతాలను, టాయిలెట్స్ కూడా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే పాఠశాలలోని అందరి విద్యార్థులు స్కూల్ యూనిఫామ్ ధరించాలని సూచించారు.

## బిబిపేటలో హనుమాన్ చాలీసా పారాయణం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 28** బీబీపేట మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో శనివారం ఉదయం 8 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించడం జరిగినది. ఇలా ప్రతి శనివారం ఉదయం 8 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం చేయబడును కావున సమస్త హిందూ భక్తులు, హనుమాన్ మాల ధారణ భక్తులు మరియు అయ్యప్ప దీక్షా భక్తులు మరియు హనుమాన్ భక్తులు మహిళా సోదరీమణులు అ. ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పారిశుద్ధ్య పనులు తనిఖీ చేసిన మండలాధికారి

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 28** బీబీపేట మండల కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేసుకోవాలని మరియు పూర్తిస్థాయి కొలతల ప్రకారం నిర్మించుకోవాలని మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్రోదయ కుమార్ గృహ యజమానులతో తెలిపారు. తర్వాత గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు వర్షాకాలం వచ్చింది కనుక ఇక్కడ నీరు నిలవకుండా చూసుకోవాలని తెలిపారు. ఎందుకంటే నీరు నిలిచిన చోట దోమలు తయారై వివిధ రోగాలకు దారితీస్తాయి అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట్ మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ సెక్రటరీ రమేష్ కుమార్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకున్న శాసనసభ్యులు





**మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 28.** మాచారెడ్డి మండల కేంద్రం చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గ్రామ దేవాలయాన్ని శనివారం స్థానిక శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఆలయం వద్ద రథం పెట్టడానికి రథశాల కట్టించడానికి ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం వారికి ఆలయం తరుపున శాలువాతో సన్మానించి ఆశీర్వదించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి ఆలయ అర్చకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ గిరిజ షెట్కర్





**రామారెడ్డి జూన్ 28 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకోవడానికి శనివారం స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్ కుమార్తె రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టిపిసిసి జనరల్ సెక్రెటరీ కాలభైరవ స్వామి వారిని దర్శించుకోవడానికి రావడం జరిగింది. ఆలయ సిబ్బంది.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించారు. తదనంతరం తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ విషయంలో,స్వామివారికి ప్రత్యేక దర్శనం సంతోషకరంగా ఉందని గిరిజ సెట్కార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,రామారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శిలాసాగర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్, గ్రామ అధ్యక్షులు బీపేట రజిత్, ఏఎంసి డైరెక్టర్ మహమ్మద్ రఫుక్, జిల్లా సెక్రెటరీ అంజయ్య ప్రసాద్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నామల రవి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అద్నాన్, మహిళా ఉపాధ్యక్షురాలు సరూప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి రవి గౌడ్, మండల సీనియర్ నాయకులు బండి ప్రవీణ్, నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధర్మారం శ్రీశైలం, లేగల ప్రసాద్, నవనీత్, నరేష్, ఆకుల గంగరాజ గౌడ్, బచ్చు సుధాకర్, రాంసింగ్, గోవింద్ నాయక్, బిక్షపతి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందం చే అవగాహన సదస్సు

- సైబర్ నేరాలు, సామాజిక అంశాలపై
- పోలీస్ కళాబృందంచే అవగాహన కార్యక్రమం

**రామారెడ్డి జూన్ 28 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం, రామారెడ్డి మండల కేంద్రంలో శనివారం సబ్‌ఇన్స్పెక్టర్ ఎస్.రాజారాం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంరామారెడ్డి హై స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా షి టీమ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 8712686094,సైబర్ నేరాల పట్ల అవగాహన రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదక ద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టిద్దని మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లల పై జరిగే నేరాలపట్ల భరోసా షీటీం అవగాహన కల్పించడం జరిగింది.టోల్ ఫ్రీ నెంబర్ 1098 కాల్ మానవ అక్రమ రవాణా జరుగుతున్నా నేరాల పట్ల పిసి.రాజేందర్ అవగాహన కల్పించారు.పై మొదలగు అంశాలపై అత్యవసర సమయంలో డయల్ 100 కు సైబర్ నేరాలు నియంత్రణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగం,సామాజిక అంశముల పైన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయ సిబ్బంది, పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి,యు.శేషారావు లు పాటల, మాటల ద్వారా వారికి అర్థమయ్యే విధానా విద్యార్థులకు వివరించి కార్యక్రమం విజయవంతం చేయడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది ఎస్సై రాజారాం తదితరులు పాల్గొన్నారు.







# మానవతా దృక్పథం చాటుకున్న మహేష్

జగదేవపూర్:, జూన్ 28(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన తిగుల్ల రాజు వారం రోజుల క్రితం అప్పుల బాధ తో ఆత్మహత్య చేసుకున్నాడు. కష్ట కాలంలో ఉన్న కుటుంబ సభ్యుల ఉన్నారన్న విషయం తెలుసుకుని బి జి వెంకటపూర్ గ్రామానికి చెందిన చెక్కల మహేష్ ముదిరాజ్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆసరాగా అండగా నిలిచి రూ. 5వేల ఆర్థిక సాయం చేసి మానవతా దృక్పథం చాటుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అప్పుల బాధతో ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని అన్నారు. రోజు కూలీ చేసుకుని జీవించే ఆ కుటుంబానికి పిల్లలను పోషించడంలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఆ కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు. మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గొల్లపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ సిద్ధులు, చెక్కల సుధాకర్, చెక్కల కనకస్వామి, కొండాపూర్ గ్రామస్తులు కృష్ణ, రాజు, శ్రీలత, కృష్ణ, లక్ష్మణ్, జహంగీర్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన జై భీమ్ యూత్



జగదేవపూర్: జూన్ 28(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ జాహురుదీన్ కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. జై భీమ్ యూత్ మానవత్వ దృక్పథంతో ముందుకు వచ్చి నిరుపేద కుటుంబానికి మా జై భీమ్ యూత్ ఎల్లవేళలా అండగా ఉంటామని, కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి తమ వంతు సహాయంగా భాధితకుటుంబానికి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం చేయటం జరిగింది.జై భీమ్ యూత్ అధ్యక్షులు ఆకారం మహేందర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లపుడూ అండగా మా (జై భీమ్ యూత్) ఎప్పుడు ముందు వుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తమ వెంట జై భీమ్ యూత్ సభ్యులు కేశపురం పెద్దులు,ముక్కెర పవన్,ఆకారం మల్లేష్ , కొలిపాక భాస్కర్, ప్రవీణ్, కేశపురం రాజు, ఆకారం బాబు ,ప్రశాంత్,ముక్కెర శేఖర్ , విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులుగా చీకట్లో నే స్కూల్ తాండ వాసులు

- కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే
- తాండలో సుడిగాలి పర్యటన చేసిన పద్మ దేవేందర్ రెడ్డి
- వారంలో విద్యుత్‌ను పునరుద్దరణ చేస్తాం.. ఎస్ఈ శంకర్







మెదక్,హవెలిఘనపూర్ జూన్ 28 (ప్రజాజ్యోతి) మండలంలోని స్కూల్ తండాలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి 33 కెవి విద్యుత్ లైన్ 9 స్తంభాలు కూలిపోయాయి. ఈ సంఘటన స్థలాన్ని శనివారం నాడు మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మండల నాయకులతో కలసి సుడిగాలి పర్యటన చేసి పరిశీలించారు. విద్యుత్ ఎస్సీ శంకర్ తో ఫోన్లో మాట్లాడి స్కూల్ తండా మీదుగా ఉన్న 33 కెవి విద్యుత్ లైన్ ను వేరే చోటుకు మార్చాలని సూచించారు. విద్యుత్ ఎస్సీ ఆఫీసులోనే ఉండటంతో తాండవాసులతో కలిసి మెదక్ విద్యుత్ ఎస్సీ కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి వెళ్లి విద్యుత్ ఎస్సీ శంకర్ కి మెమొరండము ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 25 వ తేదీన పెద్ద ఎత్తున వీచిన గాలి, వర్షానికి హవెలిఘనపూర్ మండలంలోని స్కూల్ తండాలో 33 కెవి లైన్ 9 స్తంభాలు కూలిపోయాయి అని అన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి విద్యుత్ స్తంభాలు కూలిపోయిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. స్కూల్ తండాలో ఇండ్ల పొలాల మీదుగా ఉన్న పాత లైన్ ను వేరే చోటుకు మార్చాలని సూచించారు. మూడు రోజులుగా తాండ ప్రజలు కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తగా వేసే లైన్ ను ఇండ్ల మీదుగా పొలాలలో కాకుండా రోడ్డు వెంట వేయాలని ఎస్సీ ని కోరారు. వెంటనే స్పందించిన విద్యుత్ ఎస్సీ శంకర్ సాయంత్రం వరకు 11 కెవి లైన్ ద్వారా స్కూల్ తండా కు విద్యుత్ సరఫరా అందిస్తామని అన్నారు.వారం రోజుల్లో రోడ్డు వెంట కొత్త లైన్ వేసి నిరంతరం విద్యుత్ పునరుద్ధరణ అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తాండ ప్రజలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, విద్యుత్ ఎస్సీ శంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.వీరి వెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి , స్కూల్ తాండ తాజా మాజీ సర్పంచ్ యశోదా రంజా,మాజీ వార్డ్ మెంబర్ లు రవి నాయక్, బాధ్య నాయక్, నాయకులు మ్యాకల. సాయిలు, యామి రెడ్డి దాస్, గణేష్, తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరి'శుభ్రత'అవసరం: కలెక్టర్

- మున్సిపాలిటీ అభివృద్దే ప్రధాన ఎజెండా
- పరిశుభ్రతతో ప్రజలు భాగస్వామ్యులవ్వాలి - విస్తృత పర్యటనలో కలెక్టర్ రాహుల్ రాజ్



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి,వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరమని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో సంబంధిత మున్సిపల్ అధికార సిబ్బందితో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు.వార్డులలో సమస్యలు,ప్రజారోగ్య పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రత అంశాలను పరిగణలోకి తీసుకుని వార్డులలో పర్యటిస్తూ శానిటేషన్ సిబ్బందికి,మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలకు సలహాలు,సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఇష్టానుసారంగా చెత్తను పార వేయకుండా మున్సిపల్ సిబ్బందికి తడి చెత్త,పొడి చెత్తను వేరుచేసి అందజేయాలి.పట్టణంలోని పలు షాపుల యజమానులు ఖాళీ ప్రదేశాలలో చెత్తని వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు.నర్సాపూర్ పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రజలు అధికారులు ప్లాస్టిక్'ని నిర్మూలించడానికి భాగస్వామ్యులు అవ్వాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ వైన్ షాపుల నుండే ప్రారంభం కావాలని,పరిశుభ్రత బాధ్యతలో నిర్లక్ష్యం వహించి ఇష్టానుసారంగా ప్లాస్టిక్ పారవేస్తే వైన్ షాప్ నిర్వాహకులకు 5000 రూపాయల జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్'ను ఆదేశించారు.వార్డులలో ఉన్న సమస్యలను చేపట్టవలసిన కార్యచరణ పై ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని,తద్వారా మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి,దమున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వ్యాధుల కాలం.. ఆరోగ్యం పదిలం..

- పరిసరాల పరిశుభ్రత పాటించాలి - దోమలు, ఈగలతో అప్రమత్తం
- సకాలంలో వైద్యులను సంప్రదించాలి - తిగుల్ పిహెచ్ సి వైద్యుడు రాజశేఖర్







జగదేవపూర్: జూన్ 28(ప్రజాజ్యోతి) వర్షాకాలంలో రకరకాల సీజనల్ వ్యాధులు ప్రజలని చుట్టూముడుతుంటాయి. నీటి కాలుష్యంతో జలుబు దగ్గు తుమ్ములు వాంతులు నీళ్ల విరోచనాలు వంటి రోగాలు అతులాకుతులం చేస్తాయి. ధోమకాటుతో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలతో పాటు ఫైలేరియా వ్యాధులు వస్తాయి. వీటి బారిన పడి చిన్నారులు వృద్ధులు, గర్భిణీలు అనేక ఇబ్బందులకు గురవుతారు. ఇప్పటికే ఆయా వ్యాధుల బారిన పడిన వారు ప్రభుత్వ ప్రైవేటు, ఆసుపత్రిలో చూపెట్టుకుంటున్నారు. జ్వరం, గొంతు నొప్పి, వాంతులతో ఆసుపత్రుల మెట్లు ఎక్కుతున్నారు. వాతావరణంలో జరిగిన మార్పులతోనే అధిక శాతం సీజనల్ రోగాల బారిన పడుతున్నారని వైద్యులు చెపుతున్నారు. జ్వరం ఇతర లక్షణాలు ఎక్కువగా ఉంటే వెంటనే ఆసుపత్రులకు వెళ్లాలని లేకపోతే ప్రాణానికి ముప్పు తప్పదని చెప్తున్నారు.

**టైఫాయిడ్ లక్షణాలు..**

ఎక్కువ రోజులపాటు జ్వరం తీవ్రత, నీళ్లు చీము బంక విరోచనాలు శరీరంలో ఉండే నీటి శాతం తగ్గినట్లు ఏర్పడుతుంది. దీనిని టైఫాయిడ్ లక్షణాలుగా గుర్తించాలి. టైఫాయిడ్ జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను కలిసి చికిత్స చేయించుకోవాలి. లేకపోతే ప్రాణాలకు ప్రమాదం ఉండే అవకాశం ఉన్నది.

**కలరా లక్షణాలు..**

నీళ్ల విరోచనాలు, వాంతులు కావడం ద్వారా శరీరంలో నీటి శాతం తగ్గి డిహైడ్రేషన్ అవుతుంది.

**పచ్చ కామెర్ల లక్షణాలు..**

కాలేయానికి వాపురావడం కళ్ళు పసుపు పచ్చగా మారడం ఆకలి లేకపోవడం నిరసనగా ఉండడం పచ్చకామెర్ల వ్యాధిగా గుర్తించాలి.

**దోమకాటుతో విష జ్వరాలు..**

వర్షాకాలంలో దోమల బెడద తీవ్రమవుతుంది. వానల కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారతాయి. ఖాళీ ప్రదేశాలు మురికి గుంతలు డ్రైనేజీలలో నీటి నిలువలు పెరుకపోయి దోమల ఉత్పత్తి పెరుగుతుంది. దోమ కాటు వల్ల డేంగి మలేరియా చికెన్ గున్యా వంటి విష జ్వరాలతో పాటు ఫైలేరియా వంటి రోగాలు వస్తాయి.

**ఈగలతో ముప్పు..**

వర్షాకాలంలో దోమల కంటే ఈగల కారణంగానే అనేకమంది ఆసుపత్రిలో చేరుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈగలను చంపే మందు ప్రత్యేకంగా లేదు. ఈగకు కుట్టే గుణం లేకుండా మెడికల్ ట్రాన్స్‌ఫర్ విధానం వల్ల రోగాలను తెచ్చిపెడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కడ ఉమ్మేసే గుణం ఉండడంతో ప్రజల వద్దకు ప్రాణాంతక వ్యాధులను ఈ రకంగా మోసుకెళ్తుంది. వీటితో కలరా కామెర్లు టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడతారు. దోమకాటుకు గురైన రోగులకు చికిత్స ద్వారా నయం చేయడానికి అవకాశాలు ఉన్నాయి. ఈగల ద్వారా వచ్చిన వ్యాధులను నివారించడానికి తలకు మించిన భారంగా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. వర్షాకాలంలో ఈగలు వాలకుండా ఆహార పదార్థాలపై నిత్యం మూతలు పెట్టి ఉంచాలి. చల్లని పదార్థాల కంటే వేడి పదార్థాలను ఎక్కువ తీసుకోవడం మంచిది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే తాగాలి. వాంతులు విరోచనాలు కలరా తో బాధపడుతున్న వ్యక్తికి గ్లాసు నీటిలో ఒక స్పూన్ చక్కెర చిటికెడు ఉప్పు కలిపిన ద్రావణాన్ని లేదా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తరచు తాగించాలి. వైద్యుడు వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాలి. కలరా టైఫాయిడ్ పచ్చకామెర్ల వ్యాధులతో బాధపడే రోగులను విడివిడిగా ఉంచాలి. రోగులకు సంబంధించిన గ్లాసులు ప్లేట్లు కూడా విడిగా ఉండేలా చూసుకోవాలి. చిన్న పిల్లలకు మలం కడిగిన తల్లులు తమ చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. ఇంటి పరిసరాలతో పాటు ఇంటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. నివాసాల సమీపంలోని మురుగు గుంతలను పూడ్చాలి. ఇంటిలో ఫినాయిల్ తో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి. వర్షాకాలంలో బయట ఆహార పదార్థాలను తీసుకోకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఆహార పదార్థాలపై ఈగలు క్రిములు వాలకుండా ఎప్పుడు మూతలు పెట్టి ఉంచుకోవాలి.


**పరిశుభ్రతతో వ్యాధులు దూరం..**

వర్షాకాలంలో పరిశుభ్రత తోనే సీజనల్ వ్యాధులు దూరం చేసుకోవచ్చు. నివాసాలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఆహార పదార్థాలపై ఈగలు వాడకుండా చూసుకోవడంతో పాటు వేడి పదార్థాలు మాత్రమే తినాలి. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. నీటినినిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి. అస్వస్థతకు గురైన వెంటనే సమీప వైద్యులు సంప్రదించాలి.

# పదిరోజుల్లో 127 మొబైల్ పొన్ల రికవరీ.. సిబ్బందిని అభినందించిన ఎస్పీ

- దొంగతనాల నుండి విముక్తి కోసం డిఓటీ
- మొబైల్ కొనుగోలు చేస్తే రసీదు తప్పనిసరి - జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు







మెదక్ జూన్ 28: (ప్రజాజ్యోతి ) జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన ఫోన్లను కేవలం 10 రోజులలోనే 127 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరి గిందని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత 10 రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 127 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందించారు. అధనపు ఎస్పీ ఎస్ మహేందర్ మరియు డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధు సుధాన్ గౌడ్ తో కలిసి బాధితులకు మొబైల్స్ అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డి ఓ టీ (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సీఈ ఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సీఈ ఐఆర్ పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుంద న్నారు. ఈ మొబైల్స్ రికవరీ చేయడం కోసం పోలీసు శాఖ కృత నిచ్ఛయంతో పని చేసినారు, ఒక్కో ఫోన్ రికవరీ కోసం చాలా కృషి చేశారు, ప్రజల కోసం పోలీసు ఎప్పుడు అందుబాటులో అంటారు, సమస్యలు వస్తె పోలీసు సేవలు వినియోగించుకోవాలి, పోలీసులు మనకోసం అన్నారు అని భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అన్నారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సీఈ ఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లను రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ పోగానే బ్యాంకింగ్ కు సంభందించి అన్ని బ్లాక్ చేసుకోవాలని సూచించారు.

## రాబోయే స్థానిక సంస్థల

# ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం

- మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నవీన్ రెడ్డి



అల్లాదుర్గం జూన్ 28 (ప్రజాజ్యోతి) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న ప్రజలకు ఏ ఒక్క విషయంలో కూడా మంచి చేయడం లేదని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఆరోపించారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షే మ పథకాలను ఈ ప్రభుత్వం కొనసాగించలేకపోతుందని, ఎన్నికల సమయంలో చెప్పిన 6 గ్యారంటీలను ఇప్పటివరకు నెరవేర్చపోవడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, రాజీవ్ యువ వికాస్, కళ్యాణ్ లక్ష్మి తులంబంగారం, ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ హయాంలో రైతులు, ప్రజలు సంతోషంగా ఉన్నారని, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం,పార్టీ కోసం పని చేసే నాయకులనే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలు గెలిపిస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యకర్తలు నాయకులు పనిచేస్తే బిఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



హవేలిఘనాపూర్ (ప్రజాజ్యోతి ) హావేలి ఘనపూర్ మండలంలోని రాజ్ పేట్ గ్రామంలో మూడు రోజుల క్రితం మ్యాకల చంద్రయ్య మరణించారు.పార్టీ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి చంద్రయ్య కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సాయాన్ని ఆ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు.రాజ్ పేట్ తాజా మాజీ సర్పంచ్ సాయగౌడ్,గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు, చంద్రయ్య, బాబాగౌడ్, అశోక్, యేషగౌడ్, మల్లేష్, సత్యనారాయణ, పాపగౌడ్, బుష గౌడ్ తదితరులు ఉన్నారు

## శ్రీ చైతన్య స్కూల్‌లో అక్రమంగా బుక్స్ అమ్మకాలు..

– అనుమతి లేకుండ నడిపిస్తున్న 8వ, 9వ క్లాసులు

– ఆందోళనకు దిగిన ఎబివిపి



**పరిగి, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** శ్రీ చైతన్య స్కూల్ లో అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న విషయం తెలుసుకున్న ఏబీవీపీ నిరసనగా శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు సాయి గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో ఎలాంటి బుక్స్ మెటీరియల్స్ అమ్మకూడదని, దానికి విరుద్ధంగా శ్రీ చైతన్యలు స్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, ఇష్టానుసారంగా తమ స్కూల్ పేరుతో తయారు చేసిన కిట్ బుక్స్‌ను అధిక ధరలకు కొనాలని బలవంతం చేస్తున్నారు అని అన్నారు. ఇది విద్యా హక్కులను, తల్లిదండ్రుల ఆర్థిక స్వేచ్ఛను పూర్తిగా భంగపరుస్తోందని కార్పొరేట్ స్కూల్‌లతో కుమ్మక్కై, మౌనంగా వ్యవహరిస్తూ విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాధికారులతో తనిఖీ చేయించి ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అనుమతులు లేకుండా అమ్మకాలు చేపడితే ఊరుకునే ప్రసక్తి లేదు అని ప్రైవేట్ పాఠశాలలకు, 8వ 9వ తరగతులు అనుమతులు లేకుండా నడిపిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ ని సీజ్ చేయాలని డిఇఒ అలాగే యంఇఒ కు ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నగర కార్యదర్శి గణేష్ నాయక్, నవీన్, శ్రీధర్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## అందుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

– అశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రాములు

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 28(ప్రజా జ్యోతి):** అంధుల ఆశ్రమ పాఠశాలలో అర్హులైన విద్యార్థులు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ రాములు ఒక ప్రకనలో తెలిపారు. మహబూబ్ నగర్ లోని రాష్ట్రస్థాయి అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాలు జరుగు తున్నాయన్నాయన్నారు. 6 నుంచి 14 ఏళ్ల వయసు ఉండి 40 శాతం అంధత్వం కలిగిన విద్యార్థులు అరులని ఆయన తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, దుస్తులు అందిస్తామని పేర్కొన్నారు. ప్రవేశాలకు సంబంధించి మహబూబ్ నగర్ పిల్లలమర్రి రోడ్డులోని పాఠశాలను సంప్రదించాలన్నారు. మిగతా వివరాలకు చరవాణి నంబరు 96182 43794కు సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే నివాసం నుండి కొండాపూర్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి బయలుదేరిన పురేందర్ రెడ్డి బృందం



**కూకట్ పల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సమక్షంలో వారి నివాసం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్న కొండాపూర్ ఫ్లైఓవర్ ఓపెనింగ్ కార్యక్రమానికి భారీ ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, సంజీవరెడ్డి, ఆధ్వర్యంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ గౌడ్, హరినాథ్, రామ్ చందర్, ఇబ్రహీం, లింగం, చందు, జి ప్రసాద్, శ్రీధర్, పవన్, నరసింహారావు, రమేష్, అశోక్, మహిళ నాయకురాలు సరూప తదితరులు బయలుదేరారు.

## సంస్కృతి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు కుర్చీల పంపిణీ

– ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు చేయూత నియమం అభినందనీయం

– కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ



**కూకట్ పల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు చేయూతనియడం అభినందనీయమని కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం సర్కిల్, జగద్గిరిగుట్ట రాజీవ్ గృహ కల్ప కూన మహాలక్ష్మి నగర్ లోని సంస్కృతి పాఠశాల ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థులకు కుర్చీలను అందజేశారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణలు ముఖ్యయ అతిథులుగా హాజరై పిల్లలకు కుర్చీలను అందజేశారు. స్థానికంగా ఉన్న ఆరు అంగన్వాడీ సెంటర్ లలో ఉన్న పిల్లలకు వీటిని పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ లు జగన్, సత్యనారాయణ లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో అంగన్వాడీలో చదువుతున్న విద్యార్థులకు కుర్చీలను అందజేయడం అభినందనీయమన్నారు. అందరూ ఇదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు చేయూతగా ఉండాలని ఆకాంక్షించారు. జగద్గిరిగుట్ట సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్ వాడి లకు ఆసరా నిలవడటం సంతోషమన్నారు. పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు, స్థానిక నాయకులు మహంకాళి, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, ప్రభాకర్, శ్రీనివాస్, గిరి, అంగన్వాడి టీచర్లు రాధిక, జరీనా, అరుణ, విజయలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

– 12 లక్షల 28 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..





**నందిగామ, జూన్ 28(ప్రజాజ్యోతి) :** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన24 మంది లబ్ధిదారులకు మంజూరైన 12 లక్షల 28 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల పార్టీ అధ్యక్షుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి చందు విగ్రహా ఆవష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం..

– అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన పల్లి శ్రీనివాస్ – జాతియ అంబేద్కర్ అవార్డు గ్రహీత



**పరిగి, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారులు బహుజన నాయకులు సాయి చందు విగ్రహా ఆవిష్కణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, జాతియ అంబేద్కర్ అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు మంచన పల్లి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, బహుజన నాయకులు, కవి, రచయిత, గాయకుడు అంతర్జాతీయ స్థాయిలో మహనీయుల సిద్ధాంతాలను, తెలంగాణ ఆవశ్యకతను ఉద్యమ సమయంలో అన్ని సామాజిక వర్గాలను చైతన్యం చేస్తూ, ఉద్యమంలోకి వచ్చేవిధంగా తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర సాధనలో ముందు ఉండే వారని అన్నారు. మహనీయుల విగ్రహాలు నెలకొల్పిన ప్రతి చోటకు వచ్చి తన మాట, పాటతో ఎంతో స్ఫూర్తిని నిపిన ఒక గొప్పా మహనేత వేద సాయి చందు అని కొనియాడుతూ సాయి చందు రెండోవ వర్ధంతి సందర్భంగా నేడు 29 జూన్ ఆదివారంన సాయంత్రం నాలుగు గంటలకు వారి స్వగ్రామం అమరాచింతలో వారి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున బహుజన వాదులు, మహనీయుల ఆశయాలకోసం సాయి చందు చాలా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మా గ్రామంలో పాల్గొన్నారని గుర్తు చేస్తూ, కావున ప్రతి గ్రామాల్లోని యువజన సంఘం నాయకులు గ్రామా, నియోజకవర్గ, జిల్లా స్థాయి లో పెద్ద ఎత్తున వారికి నివాళ్ళు అర్పించడానికి మీరందరు దళిత, బహుజన, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, వివిధ రాజకీయ పార్టీల, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు, కదిలీ రావాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లాకమిటీ పక్షమున మంచనపల్లి శ్రీనివాస్ కోరారు.

# పేదవాడి సొంతింటికళ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

– మాట తప్పని నాయకుడు మనోహర్ రెడ్డి

– డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్



**తాండూర్ జూన్ 28 ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడి సొంతింటి కళ నిజం చేసేందుకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లక్ష్యం పెట్టుకున్నారని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ పేర్కొన్నారు. శనివారం రోజు తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అధికారుల సూచనల మేరకు ఇల్లు నిర్మాణం కోసం మ్యాపింగ్ చేయడం జరిగిందని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుడి సమక్షంలో పూజారి మల్లు స్వామిచే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఇల్లు నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచనల మేరకు ప్రతి గ్రామములో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులందరిచే ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చెప్పారు.ఇల్లు నిర్మాణం కోసం లబ్ధిదారుడి సొంత స్థలంలో గృహ నిర్మాణ శాఖ సూచనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. నేటి నుండి వారం రోజుల్లో పునాది పనులు పూర్తి చేసి బేస్ మీట్ వరకు నిర్మాణం పనులు చేస్తే వచ్చే సోమవారం నాటికి బిల్లులు సకాలంలో వస్తాయని చెప్పారు. అంతేకాకుండా లబ్ధిదారులు గృహ నిర్మాణ శాఖ అధికారుల సూచనల మేరకు బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు, ఇందిరమ్మ లబ్ధిదారుడి మంజూరు పత్రములో ఒకేలా ఉండాలని సూచించారు. ఏ విధమైన పొరపాట్లు ఉన్న వెంటనే సరి చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుడెల్లి సాయిలు,స్థానికులు బైండ్ల వెంకటప్ప,బైండ్ల రాజు, పూటేనాయక్, శంషొద్దీన్, రమేష్, వెంకటప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు భారతదేశ భౌగోళిక స్వరూపాలను ప్రాజెక్టు రూపంలో బోధన

**ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ నరేష్**



**మోమిన్ పేట్ జూన్ 28(ప్రజా జ్యోతి) :** శనివారం నాడు మూమెంట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతదేశ పటం నుంచి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులచే భౌగోళిక స్వరూపాలను ప్రాజెక్టు ద్వారా బోధించడానికి, విద్యార్థులు భారతదేశం యొక్క వివిధ భౌగోళిక ప్రాంతాలను (హిమాలయాలు, నదులు, మైదానాలు, పీఠభూ ములు, తీర ప్రాంతాలు, ఎడారులు, దీవులు) గుర్తించి, వాటి గురించి తెలుసుకునేలా చేయాలి. ప్రాజెక్టులో భాగంగా, వారు మ్యాపులు, నమూనాలు, చిత్రాలు, ఇతర వనరులను ఉపయోగించి తమ ప్రాజెక్టును పూర్తి చేయవచ్చు అన్నారు. భారతదేశ భౌగోళిక స్వరూపాలను ప్రాజెక్టు ద్వారా బోధించడానికి కొన్ని సూచనాలు చేశారు.

**భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపాలను గుర్తించండి:** ముందుగా, భారతదేశంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలను గుర్తించండి. ఉదాహరణకు, హిమాలయ పర్వతాలు, గంగా-సింధు మైదానం, దక్కన్ పీఠభూమి, తీర ప్రాంతాలు, థార్ ఎడారి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్ దీవులు. ప్రతి ప్రాంతం యొక్క ప్రత్యేక లక్షణాలను వివరించారు ప్రాజెక్టు పనులు విద్యార్థులను బృందాలుగా విభజించి, ప్రతి బృందానికి ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాన్ని కేటాయించండి. విద్యార్థులు ఆ ప్రాంతం గురించి సమాచారాన్ని సేకరించాలి. సమాచారాన్ని సేకరించడానికి వారు పాఠ్య పుస్తకాలు, ఇంటర్నెట్, పటాలు, ఇతర వనరులను ఉపయోగించవచ్చు. సేకరించిన సమాచారంతో, విద్యార్థులు ఒక నివేదికను తయారు చేయాలి. ఆ నివేదికలో, భౌగోళిక ప్రాంతం యొక్క స్థానం, లక్షణాలు, వాతావరణం, వృక్షజాలం, జంతుజాలం, ప్రజలు మరియు వారి జీవన విధానం గురించి వివరించాలి. నమూనాలు మరియు ఇతర వనరులు విద్యార్థులు తమ ప్రాజెక్టులో భాగంగా నమూనాలు తయారు చేయవచ్చు. ఉదాహరణకు, హిమాలయాల నమూనా, నదీ వ్యవస్థ యొక్క నమూనా, మొదలైనవి. అలాగే, వారు తమ ప్రాజెక్టును మరింత ఆకర్షణీయంగా చేయడానికి, చిత్రాలు, చార్టులు, పటాలు మొదలైనవాటిని ఉపయోగించవచ్చు. సమర్పణ విద్యార్థులు తమ ప్రాజెక్టు నివేదికను మరియు నమూనాలను తరగతి గదిలో సమర్పించాలి. వారు తమ ప్రాజెక్టు గురించి వివరించాలి మరియు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి.మూల్యాంకనం విద్యార్థుల ప్రాజెక్టులను మూల్యాంకనం చేయాలి. మూల్యాంకనం ద్వారా, విద్యార్థులు నేర్చుకున్న వాటిని అంచనా వేయవచ్చు.

**ప్రాజెక్టు ద్వారా బోధన యొక్క ప్రయోజనాలు:** విద్యార్థులు చురుకుగా నేర్చుకుంటారు. వారి జ్ఞానం మరింత లోతుగా ఉంటుంది. వారు సమాచారాన్ని సేకరించడానికి, విశ్లేషించడానికి మరియు సమర్పించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేస్తారు. వారు బృందకార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా సహకార నైపుణ్యాలను నేర్చుకుంటారు. వారు తమ జ్ఞానాన్ని తమ జీవితానికి అన్వయించుకోవడం నేర్చుకుంటారు. ఈ విధంగా, ప్రాజెక్టు పద్ధతి ద్వారా, విద్యార్థులు భారతదేశ భౌగోళిక స్వరూపాలను బాగా అర్థం చేసుకుంటారు మరియు నేర్చుకుంటారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యాదవులను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

**జాతీయ బీసీ సంఘం కార్యదర్శి. జి బీరయ్య యాదవ్**



**మోమిన్ పేట్ జూన్ 28 (ప్రజాజ్యోతి) :** ఆత్మగౌరవర్యాలీ. గొల్ల కురుమ యాదవులందరూ ఒకటే జాతీయ బీసీ సంఘం కార్యదర్శి నేటివ్ ఇండియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు జి బీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన గొల్ల కురుమ యాదవ సంఘాల సభ్యులందరూ యూనిటీగా ఉండాలి. యాదవ కులస్తులైన ముకుట్ మ ని యాదవ్, సంత్ సింగ్ యాదవ్ అనే ఇద్దరిని ఉత్తరప్రదేశ్ ఇటావా జిల్లాలో ని దాదాపూ ర్ గ్రామ బ్రాహ్మణులు తీవ్రంగా హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, నేటివ్ ఇండియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం నాడు మోమిన్ పేట్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గొల్ల కురుమ యాదవులందరు ఒగ్గు కళాకారుల చేత డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీతో పాత బస్టాండ్ వరకు అవమాన పరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీరయ్య యాదవ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో యాదవులు అధిక సంఖ్యలో ఉన్నా కూడా బ్రాహ్మణ వర్గాలు యాదవుల మీద దాడులకు పాల్పడడం ధర్మం మీద దాడి చేయడం అన్నారు. బ్రాహ్మణులారా యాదవులను జాగ్రత్తగా అర్థం చేసుకొని గమనించండి యాదవులు చరిత్రహీనులు కారు చరిత్ర సృష్టిస్తారు. సనాతన హిందూ ధర్మం భ్రష్టు పట్టేందుకు బ్రాహ్మణులే కారణమన్నారు. గొల్ల కురుమ యాదవులు, ఒగ్గు కథ వారు, భాగవత పురాణం ఆలపిస్తూ ప్రజలకు వివరించడం నేరమా అని ఆయన బ్రాహ్మణ కులాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి హిందూపైన ఉందన్నారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని అగ్రవర్ణ బ్రాహ్మణుల దుర్మార్గపు పనిని సామాజిక వర్గంతో పాటు ,హిందూ సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు బ్రాహ్మణుల కంటే మొదటి పూజారులు గొల్ల కురుమ యాదవులే అన్నారు. అనంతరం ఆయన యాదవుల చేత కానుంచి మేము మా కులదేవతలైన, మల్లన్న స్వామి, బీరప్ప స్వామి ఎల్లమ్మ తల్లి, మైసమ్మ తల్లి వంటి దేవతలను పూజిస్తూ, ఇకనుంచి మేము ఎలాంటి శుభకార్యాలైన తప్ప బ్రాహ్మణులను పిలవమని ప్రతిజ్ఞ చేయించారు.మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, మానయ్య యాదవులు మాట్లాడుతూ ఇప్పటికైనా గొల్ల కురుమ యాదవులు చైతన్యవంతులై ఇలాంటి అనాగరిక చర్యలు ఎవరు చేసిన సహించే ప్రసక్తి లేదన్నారు. ఇలాంటి సంఘటనకు బాధ్యులైన వారిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఇప్పటికైనా మండల పరిధిలోని గొల్ల కురుమ యాదవ సంఘం సభ్యులందరూ కలిసికట్టుగా ఉండి వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో వార్డు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి కౌన్సిలర్లు ఎమ్మెల్యేలు ఎంపీలుగా నిలబడే విధంగా ప్రయత్నాలు చేయాలని అన్నారు.

మనం రాజకీయంగా ఎదుగుతేనే అందరిలో మనం ఉంటామని లేకపోతే మనమందరం నష్టపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్, బీసీ నాయకులు సాయిలు యాదవ్, మాజీ సర్పంచులు రాజశేఖర్.మాజీ ఎంపిటిసి చంద్రయ్య. పెద్ద గొల్ల మల్లయ్య,అంజయ్య, ఆంజనేయులు, కంది శీను, మల్లయ్య ఎంకేపల్లి, రాజయ్య,మానయ్యస అంజయ్య, బిచ్చయ్య, శ్రీనివాస్, ప్రదీప్ యాదవ్,నాగన్న మల్లేష్ యాదవ్, అంజి, పాపయ్య,ఆయా గ్రామాల గొల్ల కురుమ యాదవ సంఘం అధ్యక్షులు, ఆయా గ్రామాల గొల్ల కురుమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మిస్తే వేలాది మందికి ఉపయోగపడుతుంది

– హౌసింగ్ బోర్డ్ పైనే ఎందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు..? – బాలానగర్ పై ఎమ్మెల్యేకు సవతి తల్లి ప్రేమ ఎందుకు..?

– ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేత ఎం.యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న



**కూకట్ పల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ ప్రాంత పేద ప్రజల పట్ల కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చిన్న చూపు చూస్తూ ఏమాత్రం పట్టించుకోకుండా తాను నివసించే కూకట్ పల్లి ప్రాంతం వైపు అధికంగా శ్రద్ధ చూపిస్తున్నాడని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని గత సంవత్సరం నుండి నిధులు వేచించి 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కాకుండా, స్థలం స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే చేసిన కృషి, బాలానగర్ లో 100 పడకల ఆసుపత్రి కట్టిస్తా అని చెప్పిన మాటపై ఎందుకు అంతగా శ్రద్ధ చూపించలేదని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టిస్తానని అనేక ఎన్నికల బహిరంగ సభల్లో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. బాలానగర్ ప్రాంతంలో నిర్మించతలపెట్టిన ఆసుపత్రిపై ప్రత్యేకమైన కృషి ఎందుకు చేయలేదని, సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నాడు. తాను చెప్పేది అబద్ధం అయితే, బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తా అని అనలేదని ఎమ్మెల్యే తన సొంత నిధులతో నిర్మించిన సీతారాముల వారి దేవాలయంపై ఒట్టు వేసి చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆడుతున్న డ్రామాలను దయచేసి గమనించాలని కోరారు. బాలానగర్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించినట్లయితే స్థానిక పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే వేలాది మంది కార్మిక కుటుంబాలు వైద్యంకు నోచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలానగర్ ప్రాంత పేద ప్రజలకు వైద్యం అక్కర లేదని కూకట్ పల్లి లో ప్రభుత్వ ఆసుపత్రిని కట్టించడం ఎంత విడ్డూరంగా ఉందో బాలానగర్ ప్రాంత ప్రజలు దయచేసి గమనించాలని కోరుతూ పిలుపునిచ్చారు. కూకట్ పల్లి కి అంత శ్రద్ధ వహించినప్పుడు, బాలానగర్ కు ఎందుకు అంత శ్రద్ధ తీసుకోలేదు, అంటే ఎమ్మెల్యేకు బాలానగర్ ప్రాంత ప్రజలు కూడా ఓట్లు వేసి గెలిపించలేదా..?

## నవ్య బాలికల జూనియర్ కళాశాల లో ఆషాడ మాస గోరింటాకు సందడి

జగిత్యాల్ టౌన్,జూన్ 28, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల లో ఆషాఢ మాసం సందర్భంగా శనివారం రోజున విద్యార్థినిలు మెహందీ ఫెస్టివల్ ఘనంగా జరుపుకున్నారు.ఆషాడ మాసం వచ్చిందంటే చాలు మహిళలకు చిన్న పెద్ద తేడా



లేకుండా గోరింటాకు గుర్తుకువస్తుంది. ఆషాడం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరాలంటూ పెద్దలు చెపుతూ ఉంటారు. ఎందుకంటే జ్యేష్ట మాసంలో కురవడం మొదలైన వర్షాలు ఆషాడం నాటికి ఊపందుకుంటాయి.విద్యార్థినులు వివిధ రకాల డిజైన్ లలో మెహందీ చేతులకు పెట్టుకొని ఉత్సాహంగా సంబురాలు జరుపుకున్నారు.తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఇష్టంగా ఈ ఆషాఢ మాసం లో చేతులకు గోరింటాకు,మెహందీ పెట్టుకోవడం మన తెలంగాణ సంప్రదాయమని ,ఇది ఇలాగే ముందు తరాల వారు కూడా కొనసాగిస్తారని కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ విద్యార్థినులకు వివరించారు.ఈ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వరు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

కొడిమ్యాల,జూన్ 28,(ప్రజాజ్యోతి):
మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో శ్రీ హరిహర,శ్రీ అమృత ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లులను శనివారం అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ



చేశారు.రబీ సీజన్ 23-24కు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించవలసిన సిఎంఆర్ గడువు లోగా చెల్లించాలని ఆదేశించారు.ఆమె వెంట డిఎం సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్,మల్యాల డిటిసిఎస్ కట్ల విష్ణు,ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి,ఆర్ఐ కరుణాకర్ తదితరులున్నారు.

## రేషన్ షాపుల్లో తనిఖీలు

కొడిమ్యాల,జూన్ 28,(ప్రజాజ్యోతి):
మండలంలోని కొడిమ్యాల,పూడూర్ గ్రామాల్లోని రేషన్ షాపులను డిఎం సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంలో అక్రమాలకు పాల్పడితే కఠిన



చర్యలు తప్పవని అన్నారు.ఆయన వెంట డిటిసిఎస్ కట్ల విష్ణు,ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి,ఆర్ఐ కరుణాకర్ తదితరులున్నారు.

## అతిథి మహిళా అధ్యాపకురాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల టౌన్,జూన్ 28, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులలో అనగా తెలుగు, కెమిస్ట్రీ, జూవాలజీ, మైక్రోబయాలజీ, స్టాటిస్టిక్స్, ఫుడ్ సైన్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ లను ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు మహిళా అతిథి అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గునుకు శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో మాస్టర్ డిగ్రీ 55% మార్కులతో మరియు నెట్ లేదా సెట్ కలిగి ఉండాలని తెలిపారు. అర్హులైనవారిని డెమో ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని,



అర్హత, ఆసక్తి గల మహిళా అభ్యర్థులు జూలై 1 వ తేదీ ఉదయం 10 గంటలకు నేరుగా కళాశాలకు వచ్చి డెమోకు హాజరు కావలసిందిగా తెలిపారు. సమాచారంకు 8008163791 నెంబర్ కు సంప్రదించండి
గునుకు శ్రీలత ప్రిన్సిపాల్ జగిత్యాల

## పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

కోనరావుపేట: జూన్.28.(ప్రజా జ్యోతి)
మండలంలోని నాగారం గ్రామంలో గ్రామ పంచాయతీ పరిశుద్ధ కార్మికులకు కోనరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల నాగభూషణం ఆధ్వర్యంలో నూతన దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అప్పనా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సైన్ల నాగరాజు కాంగ్రెస్ నాయకులు బాస దేవరాజ్ బాస జనార్దన్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు మేకల ప్రదీప్ మరియు బాస పవన్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థుల, ప్రజల జీవితాలతో రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వాలు చెలగాటం

### పెంచిన బస్ చార్జీలు, బస్ పాస్ ల చార్జీలు తగ్గించాలి.

### మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్, జూన్ 28,(ప్రజాజ్యోతి)
టోల్ ఛార్జిల పేరుతో కేంద్రం, బస్ పాస్, బస్ ఛార్జిలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని జగిత్యాల మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు.పెంచిన బస్ పాస్, బస్ చార్జీలు తగ్గించాలనే డిమాండ్ తో జగిత్యాల ఆర్టీసీ



డిపో ఎదుట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి దావ వసంత ధర్నా నిర్వహించారు. పెంచిన చార్జీలు తగ్గించాలని కోరుతూ డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలన తీరుకు భిన్నంగా ప్రజా పాలనే ధ్యేయంగా ముందుకు వెళ్తామని, మార్పు దిశగా అడుగులు వేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బస్ పాస్, బస్ ఛార్జిల ధరలు పెంచి నిరుపేద విద్యార్థుల తల్లితండ్రులపై ఆర్థిక భారం మోపిందని విమర్శించారు. అరు గ్యారంటీ లు, 420 హామీలతో గద్దెనెక్కి పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలపై భారం మోపడం దురదృష్టకరం అన్నారు. హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగగానే రైతు భరోసా వేశారని, ఎగొట్టిన, ఇచ్చిన అర్హులకు అందని రైతు భరోసా నిధుల సంగతి ఏంటని వసంత రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.విద్యార్థుల కు అందించాలసిన రూ. 8వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ బకాయిలు నేటికీ చెల్లించలేదని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ లకు కోట్లల్లో నిధులు రావాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నర్థకంగా మారిందన్నారు. ఇవన్నీ ఇలా ఉ ంటే ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందాన బస్ పాస్, బస్ ఛార్జిల పేరుతో భారం మోపడం సరికాదన్నారు. మహాలక్ష్మి పథకం లోని ఉచిత బస్ సౌకర్యం పై ప్రజలకే విరక్తి వచ్చే పరిస్థితి ఏర్పడిందని బస్ ల సంఖ్యను తగ్గించి, ఉచిత ప్రయాణం అమలు చేస్తుండడంతో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని వసంత ఆరోపించారు. స్కూటీలు జాడ లేదని, తులం బంగారం ఊసే లేదని, మహిళలకు రూ 2500/- పెన్షన్ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు.ఎదో ఒక పథకం నామ మాత్రంగా అమలు చేయడం, ఆ పథకం పేరున సంబరాలు నిర్వహించుకోవడం, అర్భాటలతో కాలం వెళ్ళదీయడం గా రాష్ట్రం లో పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు పోరాటం చెయ్యడంతో పాటు, ప్రజల సమస్యలు భుజనా ఎత్తుకొని బిఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కు పాలన చేతగాక కేసీఆర్ పై ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటుందని ధ్వజమెత్తారు.రాయికల్ పట్టణ శివారులోని ఇటిక్యాల సమీపంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల కు వెళ్లే విద్యార్థులు కళాశాల వరకు ప్రయాణ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. రింగ్ బస్ రాయికల్ మండలం లోని ఆలూరు, వీరాపూర్, ధర్మాజిపేట్, తాట్లావాయి, కట్కాపూర్, దావన్ పెల్లి, వస్తాపూర్, ఒడ్డె లింగాపూర్, కొత్త పేట్, మూట పెల్లి, భూపతిపూర్, రామోజీ పేట్, ఇటిక్యాల గ్రామాల మీదుగా బస్ సౌకర్యం కల్పిస్తూ, ప్రభుత్వ కళాశాల వరకు బస్ నడపాలని సైతం వినతిపత్రం సమర్పించారు. కళాశాల వేళల్లో బస్ నడపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి సందీప్ రావు బి ఆర్ స్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్ అనిల్ తెలు రాజు మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ ప్రజా ప్రతినిధులు దేవేందర్ నాయక్ తురగ శ్రీధర్ రెడ్డి బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి సాయి కుమార్ ఎల్లా రాజన్న మహేందర్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు గంగారెడ్డి సాగి సత్యం రావు చింతల గంగాధర్ నక్క గంగాధర్ శివ ప్రసాద్ మహిళా నాయకులు అనురాధ లక్ష్మి సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు.

### ఇంటి నంబర్ కోసం 5000 డిమాండ్.

### చివరకు ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు ఆర్నకొండ ప్రసాద్.

సుల్తానాబాద్, జూన్ 28 (ప్రజా జ్యోతి):
తనకు ఇంటి నంబరు కావాలని సంవత్సర కాలంగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కానీ ఇంటి నెంబర్ ఇవ్వకపోవడంతో బాధితుడు చివరకు ఏమి చేసేది లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు ఆర్నకొండ ప్రసాద్ అనే వ్యక్తి. శనివారం కరీంనగర్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం పై దాడులు నిర్వహించి, మున్సిపల్ కార్యాలయంలో ఇన్చార్జి ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న వినోద్ తో పాటు ఔట్సోర్సింగ్ ఉ ద్యోగి బిల్ కలెక్టర్ గా గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న నాంపల్లి విజయ్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బాధితుడు ఆర్నకొండ ప్రసాద్ తన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని, తనకు ఇంటి నెంబర్



కేటాయించాలని సంవత్సర కాలంగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగానని అయినా కానీ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ మొదట పదివేల రూపాయలు డిమాండ్ చేసి, తర్వాత 5000 రూపాయలు ఇస్తే కానీ ఇంటి నెంబర్ ఇవ్వమని చెప్పడంతో తాను ఏసీబీ అధికారులను ఆశ్రయించానని తన ఆవేదనను వెలిబుచ్చారు. ఆర్నకొండ ప్రసాద్ తన షాప్ కు పిలిపించి ఏసీబీ అధికారులు ఇచ్చిన 5000 రూపాయల నగదును అందజేయడంతో, కరీంనగర్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలోని ఏసిబి అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకొని ఇద్దరు అవినీతి మున్సిపల్ ఉద్యోగులను కస్టడీలోకి తీసుకొని అరెస్టు చేశారు.

## మాజీ ప్రధాని పివి కి నివాళి

చొప్పదండి, జూన్ 28(ప్రజా జ్యోతి):
మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహారావు జయంతి సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వారి చిత్ర పటానికి పూలు వేసి శాసన



సభ్యులు మేడిపల్లి సత్యం శనివారం ఘన నివాళు లర్పించారు. తెలంగాణ ప్రాంతం నుంచి దేశ ప్రధానిగా సేవలందించిన పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడే కాకుండా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టి తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గాజర్ల రవి మృతి ఈ సమాజానికి తీరని లోటు

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్

ఎల్పిపేట,( ప్రజాజ్యోతి), జూన్ 28:
కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి ఈ సమాజానికి, వెలిశాల గ్రామానికి తీరని లోటని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్ అన్నారు. ఈనెల 18న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు పార్టీఅగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యులు, ఏఓబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ తో పాటు మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందిన సంఘటన తెలిసిందే. కాగా శనివారం వెలిశాలలో నిర్వహించిన గాజర్ల రవి సంస్మరణ సభకు ఆయన ప్రజా సంఘాల నాయకులతో కలిసి హాజరై గాజర్ల రవి చిత్రపటానికి పూలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవిగత 35 సంవత్సరాల క్రితం



ఉద్యమంలో చేరి..పీడిత ప్రజల విముక్తి కోసం నిరంతరం పోరాటం చేసిన అమరుడు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోదరుడు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ గాజర్ల అశోక్ అలియాస్ ఐతను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయనతోపాటు ప్రజాస్వామిక ఉ ద్యమకారుడు ఎరుకల రాజన్న, మేరు కుల సంఘం పెద్దపల్లి జిల్లా జేపీసీ కన్వీనర్ గూడూరి లవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు శివ ప్రసాద్ కు ఘన సన్మానం

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 28
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్న పల్లె గ్రామానికి చెందిన బాలే శివప్రసాద్ ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జర్నలిస్టు యూనియన్ ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈయనను యాదవ సంక్షేమ



సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు సన్నీ రవి మాజీ వార్డు సభ్యులు చీర ఓదెలు జంగేటి రాజయ్య మాజీ సింగిల్ విండో డైరెక్టర్ దాసరి రామస్వామి నాయకులు చీరలచ రవి కొమురయ్య జల్ల రాజకుమార్ జునుమాల అశోక్ మొట్మె రాజయ్య జునుమాల కుమార్ ఉప్పుల లింగయ్య గొడుగు శీను గొడుగు రాజు గొడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పివి నరసింహారావు జయంతి వేడుకలు

సుల్తానాబాద్ జూన్ 28 (ప్రజా జ్యోతి) భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని నెహ్రూ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణల సృష్టికర్తగా భారతదేశంలో పేరు భావించారని కరీంనగర్ జిల్లా పేరు నిలబెట్టారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయిరి మహేందర్, మినుపాల ప్రకాష్ రావు, దామోదర్ రావు, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, మేకల పోశం తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజ్జన్నకు మంత్రి పదవి ఇవ్వాలి...... పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, మినుపాల ప్రకాష్ రావు, దన్నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్ తదితరులు సీఎం ను కోరారు. పివి జయంతి అనంతరం వారు మాట్లాడుతూ మళ్లీ మంత్రివర్గ విస్తరణ చేపడితే పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్నకు మంత్రి పదవి ఇవ్వాలని వారు పేర్కొన్నారు.



## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు.

### నూతన రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సుల్తానాబాద్ జూన్ 28 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని ఎస్పిఆర్ గార్డెన్స్ లో సుల్తానాబాద్ మండలం %డ% పట్టణానికి సంబంధించిన నూతన రేషన్ కార్డ్స్ 605 మంది లబ్ధిదారులకు 33 మంది లబ్ధిదారులకు ₹ 33,03,828 /- రూపాయల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 105 మంది లబ్ధిదారులకు ₹ 41,37,000/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ...
పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు . కొత్త రేషన్ కార్డులకు త్వరలోనే సన్న బియ్యం



పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ ఘనీయంగా జమ చేయడం మనకు గర్వకారణం అని అన్నారు... ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీఓ దివ్యదర్శన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి. మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, మండల రమేష్, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సీఎంను రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రాగమయి

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వినతి



**సత్తుపల్లి జూన్28(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సీఎం ఏనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్ ఆయన ఛాంబర్ లో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసినారు. నియోజకవర్గ అభివృద్ధిపై, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని కోరగా పరిశీలించి,సానుకూలంగా స్పందించారు.

# ముఖ్యమంత్రితో కలిసి పివి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జూన్28(ప్రజా జ్యోతి):** బహుభాషా కోవిదుడు, స్వర్గీయ మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ పివి నరసింహారావు జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నివాసంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆయనతో కలిసి పీవీ జయంతి వేడుకల్లో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే శామ్యూల్ పాల్గొన్నారు.

# కల్లూరు పెనుబల్లిలో డయాలసిస్ సెంటర్ లు ఏర్పాటు చేయండి.. ఎమ్మెల్యే రాగమయి

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహను కలిసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి జూన్28(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహను హైదరాబాదులోని సెక్రటేరియల్ లో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కల్లూరు, పెనుబల్లి మండలాలలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయనకు విన్నవించారు. సత్తుపల్లి లోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి, నిర్మాణం పూర్తయిన 100 పడకల ఆసుపత్రి గురించి, నూతనంగా నర్సింగ్ కాలేజీ భవనం గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నియోజక వర్గం లోని సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా,సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు రోజుకి డయాలసిస్ పేషెంట్లు పెరుగుతున్నారని,సత్తుపల్లి ఒక్కటే సరిపోవటం లేదని, బయట డయాలసిస్ చేపించుకోవాలంటే 6వేల వరకు వెచ్చించాల్సి వస్తుందని,వారిని దృష్టిలో పెట్టుకొని రెండు డయాలసిస్ సెంటర్లను కావాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళాను అని అన్నారు.



# దగ్గుల కార్తికా రెడ్డిని ఆశీర్వదించిన పార్టీల నాయకులు, జర్నలిస్టులు..

**తల్లాడ, జూన్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)::** తల్లాడ పట్టణానికి చెందిన దగ్గుల రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె కార్తికా రెడ్డి ఓనీల అలంకరణ వేడుక శనివారం తల్లాడలోని






స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, తల్లాడ ఈవో కృష్ణారావు హాజరై ఆ చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా జర్నలిస్టులు దుగ్గిదేవర అజయ్, గుడిపల్లి నారాయణ, ఎండి బహుదూర్, షేక్ మెహరాజ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, కటికి కిరణ్, కూచిపూడి వెంకటేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, కుటుంబ సభ్యులు దగ్గుల నర్సిరెడ్డి, దగ్గుల అప్పిరెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి హాజరై దీవించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మాజీ ప్రధాని పి వి నరసింహారావు 104వ జయంతి వేడుకలు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ముందుగా మాజీ ప్రధాని, భారతరత్న బహు భాషాకోవిదుడు,భారతదేశ సంస్కరణల పితామహుడు స్వర్గీయ పి వి నరసింహారావు 104 వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి వి నరసింహారావు ఒక న్యాయవాది, 1957 లో శాసనసభ్య డిగా రాజకీయ జీవితం ఆరంభించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రి గా, భారతదేశానికి తొమ్మిదవ ప్రధాన మంత్రిగా 1991 నుండి 1996 వరకు పనిచేసినారని, బహుభాషావేత్త అని, ప్రధాని పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాత్యులని అంతేగాక మన తెలంగాణకు చెందిన తెలుగు వారిగా ఖ్యాతి గడించారని, భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మమైన సంస్కరణలకు బీజంవేసి,కుంటుబడ్డ వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకొన్న మేధావి అని, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం నడిపించిన అపర మేధావి అని మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్, రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, లింగాల రవికుమార్, బోడా శ్రావణ్,బచ్చలకూరి కాళంగి కనకరాజు, రమణ, ఫరీద్ ఖాద్రి, రాకేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ తూములూరి లక్ష్మీనరసింహారావు,



మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, రజీ భాయ్, అల్లే సాయికిరణ్, నూకారపు వేంకటేశ్వరరావు, యూసఫ్, జాకీర్ హుస్సేన్, కమతం నాగరాజు,మహమూద్, సంపటం నరసింహారావు, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, కె నారాయణ, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవికుమార్, హరినాథ్,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, చల్లా ప్రతిభారెడ్డి,బలుసు లక్ష్మి, సుగుణ నీలవేణి, ఆర్ కె తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్థిక తోడ్పాటు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అయినప్పటికీ వాటిని సరిచేసుకుంటూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం,కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ,తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ శనివారం జరిగింది.

ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, భవిష్యత్తులోనూ అమలు చేస్తుందని తెలిపారు. మంత్రి పొంగులేటి హయంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని పేర్కొన్నారు. అందులో



భాగంగానే తాజాగా తిరుమలాయపాలెం మండలానికి మంత్రి చొరవతో నూతన ఐటీఐ కళాశాల (ఏటీసీ సెంటర్) మంజూరైందని వెల్లడించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 72మంది లబ్ధిదారులకు రూ. 21.53లక్షలు,తిరుమలాయపాలెం మండలానికి చెందిన 70మంది లబ్ధిదారులకు రూ. 24.46లక్షలు, కూసుమంచి మండలానికి చెందిన 79మంది లబ్ధిదారులకు రూ.25.02లక్షలు విలువైన చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ పా ను కలిసిన గుర్తింపు సంఘం నేతలు

**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ నూతన డైరెక్టర్ పర్సనల్ అండ్ వెల్ఫేర్ గా భాధ్యతలు చేపట్టి మొదటి సారి ఇల్లందు ఏరియా



పర్యటనకు వచ్చిన గౌతమ్ పోట్రును శనివారం ఇల్లందు జియం కార్యాలయంలో గుర్తింపు సంఘమైన ఎఐటియుసి నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, ఔషధ మొక్కను అందజేశారు.

ఈ సందర్భంగా కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ సింగరేణిలో ఇల్లందు ఏరియాకు 135 సంవత్సరాలకు పైగా చరిత్రను ఉందని, బొగ్గు పుట్టినిలైనా ఇల్లందు ఏరియా ఎలాంటి అభివృద్ధికి నోచుకోక నూతన గనులు లేక మూతపడే స్థితికి చేరుకుందన్నారు. ఇల్లందు ఏరియా మనుగడ, అభివృద్ధి కొరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డైరెక్టర్ దృష్టికి కొన్ని విషయాలను తీసుకుని రావడం జరుగుతుందని పేర్కొన్నారు. జెకె ఓసి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరలో ప్రారంభం అయ్యేవిధంగా చూడాలని కోరారు. బొగ్గు ఉత్పత్తి పనులను సింగరేణి కార్మికులు నిర్వహించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని, మూత పడుతున్న జెకె ఓసిలో పంపు స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను త్వరితగతిన నిర్మించి ప్రారంభించాలన్నారు. ఇల్లందులో బ్రిటిష్ కాలం నాటి ఎన్నో పూర్వపు గుర్తులు ఉన్నాయని, ఇక్కడ మ్యూజియంలో ఏర్పాటు చేసినట్లయితే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సింగరేణి అన్ని ఏరియాలలో ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు సింథటిక్ షటిల్ కోర్టులో ఏర్పాటు చేయడం జరిగిందని, అదే తరహాలో ఇల్లందు ఏరియాలో కూడా ఒక సింథటిక్ షటిల్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగానే ఇల్లందు ఏరియాలో ఒక ఎకో న్యాచురల్ పార్కును ఏర్పాటు చేయాలని, జెకె ఓసి విస్తరణ ఏర్పాటు చేసే ప్రాంతంలో సుమారు 80 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి గతంలో జెకె ఓసి నిర్వాసితులకు అందించిన విధంగా వీరికి కూడా ప్రత్యేక ఆర్ అండీ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా, నాయకుడు దాట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డైరెక్టర్ కు వినతి

**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియాలో నూతనంగా ప్రారంభించనున్న జెకె 5 ఓసి విస్తరణలో నిర్వాసితులకు న్యాయం చేయాలని నిర్వాసితులు, అఖిలపక్ష నాయకులు శనివారం ఇల్లందుకు వచ్చిన డైరెక్టర్ (పా) కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ జెకె 5 విస్తరణ పేరుతో మొదలుపెట్టుతున్న ఓసిలో తమ ప్రాంతం ఉందని, 135 ఏళ్ల చరిత్ర కలిగిన ఇల్లందులో ఈ ప్రాంతం నుండే బొగ్గునిక్షేపాలను కనుగొన్నారన్నారు. ప్రస్తుతం జెకె5 ఓసి విస్తరణలో భాగంగా తమ ఇల్లులు, పొలాలను కోల్పోతూ నిర్వాసితులుగా మారుతున్నామని పేర్కొన్నారు. ఇక్కడ సర్వే చేసిన ఇండ్లకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని గతంలో జెకె 5 ఓసి నిర్వహణలో వారికి ఆర్ అండ్ ఆర్ వర్తింప చేశారని అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన వారికి ప్యాకేజీ ఇచ్చారని, చెట్టు పుట్టకు కూడా ప్యాకేజీ ఇచ్చారని వారిలాగే ఈ ప్రాజెక్టులో ఉన్న తమకు అందించాలని కోరారు. ఎఫెక్ట్ ఏరియాలో ఉన్న ప్రాంతాలను సింగరేణి దత్తత తీసుకోవాలని ముందుగా వాటిని ప్రభుత్వానికి అప్పజెప్పి పట్టాలు ఇప్పించాలని అలాగే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు పిల్లలు ఉంటున్న క్వార్టర్స్ ను వారికి కేటాయించాలని, భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించాలని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తులో జరగబోయే టెండర్లలో వారికి అవకాశం కల్పించాలని, ఇక్కడ స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎఫెక్ట్ ఏరియాలను మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు కె. సారయ్య, యండి. నజీర్ అహ్మద్, ఐఎన్టియుసీఐ నేతలు జె. వెంకటేశ్వర్లు, గోచికొండ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, అఖిల పక్ష నాయకులు చందావత్ రమేష్ బాబు, వడ్ల శ్రీనివాస్, ఎట్టి హరికృష్ణ, క్లింట్ రోచ్, ధనసరి రాజు, సదరం మహేష్, రెంటల సదా, పూనెం మధు, లాలు, విజయ్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.


# డైరెక్టర్ ను కలిసిన ఐఎన్టియుసీ నేతలు

**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) గా నూతనంగా నియమితులైన గౌతమ్ పోట్రు శనివారం మొదటిసారి ఇల్లందు ఏరియాకు రావడంతో స్థానిక జియం కార్యాలయంలో ఐఎన్టియుసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, సెంట్రల్ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహబూబ్ లు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి వినతి పత్రం అందజేశారు. ఇల్లందు సింగరేణి ఏరియా హాస్పిటల్ నందు డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందిని తక్షణమే భర్తీ చేయాలని ప్రతి వారం జనరల్ ఫిజీషియన్ వచ్చేలా ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిదంగా కెఓసి భవిష్యత్తులో రాబోయే పిట్ -3 ఓసి ని సింగరేణి యాజమాన్యంతో బొగ్గు తీయించాలని, జెకె 5 ఓసిని త్వరగా ప్రారంభించాలని, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను సింగరేణిలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు మినిమం వేజెస్ తో ఇవ్వాలని, సిహెచ్పి నుంచి బొగ్గు రేకులు పోయే విధంగా తిరిగి పునరుద్దించాలన్నారు. యాక్టింగ్ క్లర్కులను పర్మినెంట్ క్లర్కులుగా నియమించాలని, నైనీ బ్లాకుకు ఇల్లందు, సింగరేణి నుంచి కానీ సెక్యూరిటీ సిబ్బందిని బదిలీ చేయవద్దని కోరారు. సానుకూలంగా స్పందించినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసీ నేతలు జి. యాదగిరి, పోతునూరి మాధవ్, శ్రీనివాస్ రెడ్డి, రఘు, వెంకటేశ్వర్లు, కోట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




# చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు లేదు

**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** భారత దేశంలో ఒక పరిపాలనా దక్షకుడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ విమర్శించారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలు సరి కాదన్నారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో ఉన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకమన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలని పేర్కొన్నారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వంతో పాటు అదే విధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని తెలిపారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీలో పాఠాలు నేర్చుకొని మీ తండ్రి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని, ఇదే పార్టీ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని పార్టీ ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిందని గుర్తు చేశారు.



# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్టుకు ప్రమాదం ఉ ందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్టులను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట



రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్టులపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# మహాటీవీ ఛానల్‌పై దుండగుల దాడి

మొదటిపేజీ తరువాయి..

ఫాం ఎక్స్‌లో స్పందించారు. ' హైదరాబాద్ మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలి. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే,



తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను.' అని చంద్రబాబు అన్నారు. మంత్రి నారా లోకేష్ కూడా మహాన్యూస్ పై దాడిని ఖండించారు. 'తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తున్నాను. హైదరాబాద్ లోని ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్నానని లోకేష్ అన్నారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని మాజీమంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అదే క్రమంలో.. అబద్దాలకు, అసందర్భ ప్రేలాపనలకు, మీడియా ముసుగులో చేసే రాజకీయాలకు కూడా అస్సలు తావు ఉండకూడదని వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లోని ఓ న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై దాడి ఘటన నేపథ్యంలో కేటీఆర్ స్పందించి ఈ మేరకు ప్రకటన చేశారు.' కానీ, నేటి రాజకీయాల్లో అన్నీ మెయిన్ స్ట్రీమ్‌కి తీసుకొచ్చారు. భారాస సోదరులు సంయమనం పాటించాలి. న్యాయ పక్రియను నమ్ముకుందాం. మీ బాధను అర్థం చేసుకోగలను. పార్టీ, నాపై మీకు ఉన్న ప్రేమను గౌరవిస్తాను. ఈ బురదజల్లే ప్రయత్నంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం' అని కేటీఆర్ తెలిపారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. మీడియాపై దాడి హేయమైన చర్య అని అన్నారు. మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్థనీయం కాదని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. మహాన్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ (ఓజీఠ।బఠ ఐబీపజీస ఉనీబీట) అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. పత్రికా విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని చెప్పారు. మీడియా ప్రసారాలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం సహించరానిదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వాస్తవాలను ప్రజలకి వివరిస్తున్న మహాన్యూస్‌పై దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. మహాన్యూస్ ఛానల్‌పై జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యవాద వాదులు అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## మంత్రి అడ్లూరికి తప్పిన ప్రమాదం

ధర్మపురి,జూన్28(ప్రజాజ్యోతి): రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కారు ప్రమాదానికి గురైంది. ఆయన ప్రయాణిస్తున్న కారును మరో కారు ఢీకొట్టింది. దీంతో మంత్రి కారు టైరు ఊడిపోయింది. శనివారం సాయంత్రం మెట్‌పల్లి నుంచి ధర్మపురి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో మంత్రితో పాటు ఎవ్వరికీ ఏమీ కాలేదని తెలుస్తోంది. ఇక, తన కారు టైరు ఊడిపోవటంతో కార్యకర్త కారులో మంత్రి వెళ్లిపోయారు. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. 'నిరుద్యోగులకు బీఆర్ఎస్ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో హరీష్ చెప్పగలరా. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా. ఒక్క ఉద్యోగికి అయినా.. కేసీఆర్ నియామక పత్రం అందించారా. ప్రజలను డైవర్ట్ చేసేలా హరీష్ మాట్లాడుతున్నారు.నిరుద్యోగులను ఏడిపించింది మీరు కాదా. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ పాడు చేసింది.

# పింఛన్లు పేదలకు ఆర్థిక భరోసాను అందిస్తాయి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ పథకాన్ని వర్తింప చేయండి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్28:
పేదలకు ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు ఆర్థిక భరోసా ను, సామాజిక భద్రతను అందిస్తాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలో గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో చేయూత పథకంపై అన్ని మండలాల ఎంపీడీవోలు,ఎంపీ వోలు,మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు,బిల్ కలెక్టర్లు, సెక్షన్ సిబ్బంది, పోస్టల్ శాఖ సిబ్బందికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చేయూత పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ పథకాన్ని వర్తింప చేయాలని సూచించారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం సూచించిన పారా మీటర్స్ ను ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. ప్రభుత్వ పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శుల పాత్ర



కీలకమని, పింఛన్ల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తోందన్నారు. చనిపోయిన వారి వివరాలను సేకరించి వారి స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారు ఉంటే వారికి పింఛన్ మంజూరు చేయాలన్నారు. మంజూరుకు సంబంధించి ఎంపీడీవోలు కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రతిపాదనలను ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో పింఛన్ల కోసం ఎక్కువ ఫిర్యాదులు రావడంతో ఈ అంశంపై పూర్తిగా దృష్టి సారించి, అన్ని సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఆమె సూచించారు.



జిల్లాలోని ఊట్కూరు, మక్తల్, మాగనూర్ మండలాలతోపాటు నారాయణపేట, కోస్గి మున్సిపాలిటీలలో ఈ పథకం అమలులో లోటు పాట్లను సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెర్ఫ్ డైరెక్టర్ గోపాలరావు చేయూత పథకంలో అర్హుల ఎంపిక, మంజూరు కు పాటించాల్సిన నిబంధనలు, చనిపోయిన వారి వివరాల అప్ డేట్ గురించి క్లుప్తంగా వివరించారు. అంతకుముందు డిఆర్డిఓ మొగులప్ప జిల్లాలో 75,265 (అన్ని రకాల) పింఛన్లు ఉన్నాయని, వారికి ప్రతి నెలా 19.35 కోట్లు చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీ విధానాల వల్లే వ్యవస్థల విధ్వంసం :శ్రీరాం నాయక్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 28:
బీజేపీ అనుసరిస్తున్న నిరంకుశం విధానాల వల్లే చట్టభద్ధ,రాజ్యాంగ బద్ధ వ్యవస్థలు విధ్వంసం అవుతున్నాయని సీపీఎం రాష్ట్ర నాయకులు ఆర్. శ్రీరాం నాయక్ విమర్శించారు.చట్టబద్ద రాజ్యాంగ బద్ద సంస్థల స్వతంత్రతను నిష్పక్షతను దుర్వినియోగం చేస్తూ వ్యవస్థలను నాశనం చేస్తున్నారని విమర్శించారు.గతంలో ఎన్నికల కమిషనర్ ను నియమించే ప్రక్రియ లో ఉన్న న్యాయ వ్యవస్థ



భాగస్వామ్యన్ని పూర్తిగా తొలగించి,కమిషనర్ ను ఎన్నుకునే విషయంలో కేంద్రానికి పూర్తిగా అధికారాలు ఇచ్చిందని విమర్శించారు.ఇప్పుడు కొత్తగా రాజ్యాంగంలో లౌకిక సోషలిస్టు పదాలను పూర్తిగా తొలగించి దేశాన్ని ఏక కేంద్ర రాజ్యాంగంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు సీపీఎం రాష్ట్ర నాయకులు పిట్టల రవీందర్ మతం మతోన్మాదం అనే అంశం పై క్లాసు బోధించారు.ఆదిమ సమాజంలో ఏర్పడిన మిగులపై ఆధిపత్యం చేలాయించడానికి, భూస్వామ్య సమాజంలో తిరుగుబాటు రాకుండా ప్రశ్నించకుండా ప్రజలపై అశాస్త్రీయ భావాలు రుద్దారని అన్నారు.ప్రజల విశ్వాసాలు ఆహార అలవాట్ల పై జరుగుతున్న దాడులనువ్యతిరేకించాలని అన్నారు.మతాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని, కానీ రాజ్యం దోపిడీనికొనసాగించడానికి మూఢ బావాలు పెంపొందించి మతోన్మాద విధానాలను కొనసాగిస్తున్నదని అన్నారు.పార్టీ కార్యకర్తలు సమాజంలో జరుగుతున్న అంశాలను శాస్త్రీయ కోణంలో అధ్యయనం చేసి సిద్ధాంతిక అవగాహన కలిగి ఉండి ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు.అంతకు ముందు శిక్షణ తరగతుల సందర్భంగా పార్టీ జెండాను కార్యకర్తలతో ఎగురవేశారు.ఈ శిక్షణా తరగతులకు సీపీఎం రాష్ట్ర నాయకులు బి.ప్రసాద్ జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి జిల్లా కమిటీ సభ్యులు జి. రాజు,రేపల్లె దేవదాసు,జి కే,ఈదన్న,పరం జ్యోతి, మద్దిలేటి,వివి.నరసింహ, ఉప్పేర్ నరసింహ,నర్మద మండలాల కార్యదర్శులు ఈశ్వర్ పార్టీ కార్యకర్తలు వెంకటేశ్వర్లు,మోష, వెంకటస్వామి,అలీ అక్బర్,నాగరాజు, అయ్యప్ప,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్నారు.శనివారం అలంపూర్ పట్టణంలో రెండు రోజుల పాటు జరుగుతున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అనుసరించిన నిరంకుశ, అప్రజాస్వామిక విధానాల వల్ల గత 11 సంవత్సరాల కాలంలో చట్టబద్ధ, రాజ్యాంగ బద్ధ వ్యవస్థలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని విమర్శించారు.తమ విధానాలకు మద్దతు తెలపని వారిని,నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేవారిని ఇబ్బందులకు గురి చేస్తూ అణిచివేస్తున్నారని

## కొందరు నా వ్యాఖ్యలతో నొచ్చుకున్నారు

మొదటిపేజీ తరువాయి..

నేత కొండా మురళి వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇటీవల పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన శనివారం గాంధీభవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు.



గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో కార్యకర్తలతో తరలివచ్చిన ఆయన.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు వివరణ ఇచ్చారు. ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించారు. అనంతరం కొండా మురళి మాట్లాడుతూ.. 'నా వ్యాఖ్యలపై మల్లు రవికి వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు గౌరవం ఉంది. కొందరు నేతలపై వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో అందరికీ తెలుసు. కార్యకర్తలను పట్టించుకోవాలని మాత్రమే కోరాను. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి. బీసీలకు మేలు జరగాలని 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే తపన మా అందరిలో ఉంది' అని పేర్కొన్నారు. మరోవైపు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మాట్లాడారు. మేం నోటీసు ఇస్తే కొండా మురళి వచ్చారు. ఆయన మాకు వివరణ ఇచ్చారు. రాతపూర్వకంగా కూడా వివరణ ఇచ్చారని తెలిపారు.

# ఎన్ఎంసీ మార్గదర్శకాలు పాటించాలి

## రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి (ఐఏఎస్)

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్28:
నేషనల్ మెడికల్ కౌన్సిల్ ( ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా నారాయణపేట మెడికల్ కళాశాలలో అన్ని వసతులు ఉ ండేలా చూసుకోవాలని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి (ఐఏఎస్) వాసం వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు.శనివారం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రిని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి తనిఖీ చేశారు. ముందుగా జిల్లా ఆస్పత్రి లోని అత్యవసర విభాగం, జనరల్ వార్డు, ఐసీయూ, జనరల్ మందుల విభాగాలను పరిశీలించారు.జనరల్ వార్డు లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి లో ఉన్న వసతి సౌకర్యాలు,అవసరమైన సదుపాయాలు, ఖాళీ పోస్టులు, కళాశాల చుట్టూ ప్రహరీ, మార్చురీ గది నిర్మాణం, జనరేటర్లు, ఆక్సిజన్ ప్లాంటు, ఇంటర్నల్ రోడ్లు, పారిశుద్ధ్య సిబ్బంది, తదితర అంశాలను వివరించారు. జిల్లా జనాభా, మెడికల్ కళాశాల పరిధి, జిల్లా ఆస్పత్రి



విస్తీర్ణం,మండలాలు, గ్రామ పంచాయతీలు,ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ ల వివరాలు, సర్జరీలు, ఎన్ని జరుగుతాయో సరాసరి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా తెలియ జేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల, జిల్లా ఆస్పత్రి కి ఇంకా ఏయో సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరమో గుర్తించి సమగ్ర నివేదిక అందజేయాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కు సూచించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అనుగుణంగా ఆచార్య పోస్టులు అవసరం,పలు విభాగాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు, అందుబాటులోని సదుపాయాలు, కొత్తగా సమకూర్చాల్సిన వసతుల నివేదిక ఆధారంగా ప్రభుత్వానికి రెండు రోజుల లోపు ప్రతిపాదనలు పంపుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేష్, వైద్య నిపుణులు ఆదిత్య, టీజీ ఎమ్ఐడిసి డీ.ఈ. కృష్ణ మూర్తి, ఏ ఈ సాయి మురారి పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్

చండూరు జూన్ 28(ప్రజా జ్యోతి):
నల్గొండ జిల్లా చండూరు మండల మున్సిపాలిటీని భవిష్యత్తు అవసరాలకు



అనుగుణంగా మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుకుంటూ అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో చండూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై జరిగిన సమీక్ష సమావేశంలో చండూరు మాస్టర్ ప్లాన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. హైదరాబాదుకు చెందిన సీనియర్ మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సుభాని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా భూగర్భ మురుగు నీటి వ్యవస్థ, మురుగునీటి శుద్ధి కేంద్ర ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, కూడళ్ళ నిర్మాణం, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, నూతన మున్సిపాలిటీ పరిపాలన భవనం, పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మాణాలపై యాక్షన్ ప్లాన్ రెడీ చేశారు. చండూరు రెవిన్యూ డివిజన్ గా మారిన తర్వాత భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని వారికి సరిపడా మౌలిక వసతులను కల్పించాలని నిర్ణయించారు.. ప్రధానంగా డ్రైనేజ్ సిస్టంపై లోతుగా అధ్యయనం చేసి దానికనుగుణంగా మాస్టర్ ప్లాన్ రెడీ చేశారు.ఈ యాక్షన్ ప్లాన్ ను రానున్న మూడు ఆర్థిక సంవత్సరాలలో విడతల వారీగా అభివృద్ధి చేసుకోవాలని. ఈ అభివృద్ధికి సంబంధించిన నిధులను ప్రభుత్వంతో మాట్లాడి తీసుకొచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.ఈ సమీక్ష సమావేశం లో ఉమ్మడి నల్గొండ జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు, డి ఈ మనోరమ, ఏ ఈ నాగ ప్రసాద్, విద్యుత్ ఏ ఈ గణేష్, చండూరు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చినట్లు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీఎంహెచ్ఎస్ఆర్బీ) సెక్రటరీ గోపీకాంత్‌రెడ్డి తెలిపారు. మల్టీ జోనల్1 లో 379 పోస్టులు, మల్టీ జోనల్2 లో 228పోస్టుల భర్తీకి నియామక పక్రియ జరగనుంది. జూలై 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ పక్రియ ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ చాన్నాళ్ల తర్వాత భారీ ఉద్యోగ నోటిఫఇకేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలను ఈ నియామకం కింద భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే వారి వయసు 46 ఏళ్ల లోపు ఉ ండాలి. సంబంధిత



విభాగంలో అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ పక్రియ జూలై 10వ తేదీ నుంచి ఆరంభమ వుతుంది. జూలై 17 సాయంత్రం 5 గంటలలోపు అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ - లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని గుర్తుంచుకోవాలి. దరఖాస్తు ఫీజు రూ.500 లు కాగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. జూలై 18-జూలై 19 వరకూ అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్ ద్వారా వివరాలు సరిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెల జీతం రూ.68,900- రూ.2,05,500 మధ్య ఉంటుంది. నోటిఫికేషన్ ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967